దొంగలు దొరికారు!
- వేర్వేరు చోరీ కేసుల్లో 12 మంది అరెస్టు
- రూ.59.60 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం
- వెల్లడించిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్

7



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్

స్వామిత్వ సర్వే వేగవంతం చేయాలి : కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న స్వామిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. స్వామిత్వ సర్వే పురోగతిపై శనివారం కలెక్టర్ షాన్‌మోహన్ కాకినాడలో తన క్యాంపు కార్యాలయం నుంచి సర్వే, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, మండల సర్వేర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద కాకినాడ జిల్లాలో 217 రెవెన్యూ గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెక్టరైజేషన్ ప్రక్రియ 65 శాతం పూర్తయ్యిందన్నారు. సర్వే, రెవెన్యూ, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో మండల, గ్రామ సర్వేయర్లు ఇంజినీరింగ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకుని డిసెంబరు 2న వెక్టరైజేషన్ ప్రక్రియ తప్పని సరిగా నూరుశాతం పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే, మ్యాపింగ్ కోసం ఏర్పాటుచేసిన స్వమిత్వ పథకం పనులపై తక్కువ ప్రగతి కనబర్చిన అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సర్వే వేగవంతంచేసి సకాలంలో పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్‌లో డీపీవో రవికుమార్, ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, సర్వేశాఖ ఏడీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పెద్దమల్లాపురం కేంద్రంగా నూతన ఐటీడీఏ

కేంద్రం సానుకూలంగా ఉంది : కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

కలెక్టరేట్ (కాకినాడ), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలో పెద్దమల్లాపురం కేంద్రంగా నూతన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి సంబంధించి కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి లిఖితపూర్వకంగా సమాధానం వచ్చిందన్నారు. కేంద్రమంత్రిత్వశాఖ సూచనల ప్రకారం పెద్దమల్లాపురం కేంద్రంగా నూతన ఐటీడీఏ ఏర్పాటుకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్రానికి పంపించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రికి కూడా లేఖలు రాయడం జరిగిందన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు.

లెక్కకు.. చిక్కేనా!





పులుల జాడెక్కడ

- అభయారణ్యంలో రేపటి నుంచే గణన
- 3 రోజులు అడవిలో అడుగుజాడల గుర్తింపు
- 2022లో 6 చిరుతలు, 4 పెద్దపులులు

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అడవుల్లో పులుల లెక్కింపునకు రంగం సిద్ధమైంది. పాపికొండల అభయారణ్యం, కాకినాడ, ఏలేశ్వరం అటవీ డివిజన్లలో వీటి సంఖ్య లెక్కించేందుకు సోమవారం నుంచి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. తొలి మూడు రోజులు రోజుకు ఐదు కిలోమీటర్ల పాటు అడవుల్లో తిరిగి వీటి అడుగులు, ఇతర గుర్తులు సేకరించనున్నారు. ఆ తర్వాత ట్రాన్సెక్ట్ లైన్ ఏర్పాటుచేసి దాని వెంబడి 280కిపైగా ట్రాప్ కెమెరాలు బిగించి పులులను లెక్కించనున్నారు. 2022లో నిర్వహించిన సర్వేలో పాపికొండల్లో ఆరు చిరుతలు, నాలుగు పెద్ద పులులు గుర్తించారు. ట్రాప్ కెమెరాకు చిక్కని పులులు ఎక్కువగానే ఉండొచ్చని తేల్చారు. గతేడాది సెప్టెంబరులో పాపికొండల నుంచి పులులు దారితప్పి రాజమహేంద్రవరం పుష్కరవనం, ప్రత్తిపాడులో సంచరించి బెంబేలెత్తించాయి.

నాలుగేళ్లకు ఒకసారి..



పాపికొండల అభయారణ్యంతోపాటు కాకినాడ, ఏలేశ్వరం, రంపచోడవరం అటవీ డివిజన్లలో పులులు, చిరుతలు ఎన్ని ఉన్నాయనే దానిపై అటవీ శాఖ నాలుగేళ్లకోసారి పులుల లెక్కింపు చేపడుతోంది. చివరిగా పాపికొండల్లో 2022లో పులుల లెక్కింపు జరిగింది. ఉమ్మడి తూర్పు, ఉమ్మడి పశ్చిమ జిల్లాల్లోని అభయారణ్యంలో రెండు దశల్లో చెరో 45 రోజులు 116 ప్రాంతాల్లో 232 ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేసి సంఖ్య లెక్కించారు. అందులో భాగంగా నాలుగు పెద్ద పులులు, ఆరు చిరుతలు ఉన్నట్టు తేల్చారు. ట్రాప్ కెమెరాకు చిక్కని చిరుత పులులు మరో పది వరకు ఉండొచ్చని అంచనా వేశారు. రంప చోడవరం, మారేడుమిల్లి అడవుల్లో పులులకంటే చిరుతల సంచారం అధికంగా ఉందని నిర్ధారించారు. అంతకుముందు 2018లో నిర్వహించిన సర్వేలో ట్రాప్ కెమెరాలకు పులులు, చిరుతలు చిక్కలేదు. దీంతో ఆ ఏడాది సర్వే వివరాలను బయటపెట్టలేదు.

280 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు

20 కిమీటర్ల పరిధిలో పులుల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు చేశారు. తొలి మూడు రోజుల పాటు అభయారణ్యం, అటవీ డివిజన్లలో ఒక్కో రూట్‌లో రోజుకు ఐదు కిలోమీటర్ల చొప్పున అటవీ సిబ్బంది అడవిలో తిరగనున్నారు. పులులు, చిరుతలు,ఇతర మాంసాహార జంతువుల పాద ముద్రలు, ఇతర గుర్తులు సేకరిస్తారు.ఈ వివరాలను ఎం-స్ట్రైప్స్ యాప్‌లో నమోదు చేస్తారు. డిసెంబరు 6 నుంచి 8 వరకు అభయారణ్యంలో ట్రాన్సెక్ట్ లైన్ సిద్ధం చేస్తారు. నెలాఖరుకు గుర్తించిన ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. పాపికొండల అభయారణ్యం పరిధిలో, 220, కాకినాడ, ఏలేశ్వరం డివిజన్లలో 60 కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

పులుల ఆవాసం అక్కడే..

పులులు, చిరుత పులులకు పాపికొండల అభయారణ్యం పెట్టింది పేరు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, అల్లూరి జిల్లా ఏజెన్సీ కలిపి మొత్తం 2.6 లక్షల ఎకరాల్లో పాపికొండలు విస్తరించి ఉన్నాయి. మొత్తం 391 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉన్న పాపికొండల మధ్యలో గోదావరి ఉంది. అందుకే పులుల ఆవాసానికి పాపికొండలు ప్రసిద్ధి. పులులు గోదావరికి అటూఇటూ తిరుగుతుంటాయి. దట్టమైన అటవీప్రాంతం కావడంతో అనేక రకాల పక్షులు, జంతువులు సైతం సంచరిస్తుంటాయి. ఆహారం, నీటికి పులులకు పాపికొండల్లో ఢోకా ఉండదు. దీంతో పాపికొండల అభయారణ్యంలో పులుల సంచారం అధికం. ఇంత అనుకూల వాతావరణం ఉండడంతో ఏటా వీటి సంతానం వృద్ధి చెందుతోంది.

పులుల సర్వే చేస్తారిలా..

సర్వేలో పులులు, చిరుతల లెక్క పక్కాగా తేల్చడానికి అటవీ శాఖ నాగార్జున సాగర్- శ్రీశైలం టైగర్ రిజర్వు (ఎన్ఎస్‌టీఆర్), వైల్డ్‌లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ ఐఐ) నిపుణులతో కలిసి పనిచేయనుంది. ఫిబ్రవరి మొదటి వారానికి పులులు, చిరుతల సంఖ్య తేలనుంది. ఈ దఫా పులుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న నాలుగు పెద్దపులులు, ఆరు చిరుతలు రెట్టింపునకు పైగా ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రధానంగా గడచిన కొన్నేళ్లలో వీటి సంతానం బాగా వృద్ధి చెంది ఉంటుందని విశ్లేషిస్తున్నారు. పైగా గతేడాది పాపికొండల నుంచి దారితప్పి పులులు బయటకు వచ్చిన సంఘటనలను విశ్లేషిస్తున్నారు.

రంపచోడవరంలో వాయిదా

గతేడాది సెప్టెంబరులో రాజమహేంద్రవరం నగరంలోకి చిరుత దారితప్పి వచ్చింది. పాపికొండల అభయారణ్యం విస్తరించిన వీఆర్‌పురం, రంపచోడవరం, మారేడుమిల్లి, గోక వరం మీదుగా చిరుత రాజమ హేంద్రవరంలోకి దారి తప్పి వచ్చి ఉండొచ్చని భావించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి పోలవరం ప్రాజెక్టు మీదుగా రంప ఏజెన్సీ వరకు విస్తరించి ఉన్న పాపికొండల అభయారణ్యంలో పులుల సంచారం బాగా పెరిగిందని అటవీశాఖ అంచనా వేస్తోంది. రంపచోడవరం అటవీ డివిజన్ పరిధిలో ఇటీవల మావోల సంచారం నేపథ్యంలో తాత్కాలికంగా ఇక్కడ పులుల గణన వాయిదా వేసినట్టు అటవీశాఖ తెలిపింది.

ఔత్సాహికులకు ప్రోత్సాహం

- ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) యూనిట్ల ఆధారంగా రుణాల మంజూరు
- జిల్లాకు 126 యూనిట్లు.. ఇప్పటికే 56కిపైగా మంజూరు

(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

పచ్చళ్ల వ్యాపారం చేయాలని ఉందా? కరకరలాడే అప్పడాలు తయారీచేసి అమ్మాలని ఉందా?, మామిడితాండ్ర తయారీ యూనిట్ పెట్టాలని ఉందా?, పాలఉత్పత్తులను తయారు చేయగలరా? బేకరీలు, పిండిమరలు, గానుగలు ఇలా... ఏదైనా వ్యాపారం చేయాలని ఉన్నా.. సూక్ష్మ, కుటీర పరిశ్రమలు నడపాలని ఆసక్తి ఉన్నా.. అలాంటి వారికి కేంద్రప్రభుత్వ చేయూతనిస్తోంది. ఆధునిక సాంకేతిక పద్ధతులతో వ్యాపారాన్ని లాభదాయకం చేసేందుకు ప్రధాన మంత్రి సూక్ష్మ, ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం(పీఎంఎఫ్ఎంఈ) తోడ్పాటును అందిస్తోంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ(ఏపీఎఫ్ఎంఎస్) రాయితీ రుణాలు అందిస్తోంది. జిల్లాలో చిన్నతరహా ఆహార పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం రుణాలు అందిస్తూ ప్రోత్సాహమిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 126 యూనిట్లు ఇవ్వనుంది. ఇందులో 56కిపైగా యూనిట్లను ఇప్పటికే గుర్తించి మంజూరు చేశారు. మిగతావి ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇవ్వనున్నారు. ప్రభుత్వం వీటిని ఆసక్తి కలిగిన రైతులు, మహిళలు, యువజన సంఘాలకు ప్రాధాన్యమిస్తోంది. పిండిమరలు, వెజ్, నాన్‌వెజ్ పచ్చళ్లు, మిరప, పసుపు, మసాలా పొడులు, కొబ్బరిపొడి, పూతరేకులు, కేకులు, ఇడ్లీలు, దోశ పిండి తయారీ యూనిట్లకు రూ.ఐదు లక్షల లోపు, వంటనూనెలు, చాక్లెట్లు, నూడిల్స్ చిరుధాన్యాల ఆహార ఉత్పత్తులు, పండ్ల జామ్, జెల్లీ, చపాతీ, పరోటా, పశువుల దాణా తయారీ, అల్లం, వెల్లుల్లిపేస్ట్ తయారీ, పానీపూరీ యూనిట్లకు రూ.పది లక్షలలోపు రుణాలు అందిస్తున్నారు. ధాన్యం, పప్పు మిల్లులు, తేనె శుద్ధి, నూనెల తయారీ, ఆహార శుద్ధి యూనిట్లు, కొబ్బరి పాల తయారీ యూనిట్లకు రూ.20 లక్షలు, కాఫీ ప్రాసెసింగ్, లెమన్ ప్రాసెసింగ్, జీడిమామిడి పరిశ్రమలు, చేపలు, మాంసం ప్రాసెసింగ్ యూనిట్లు, చెరకు ఆధారిత బెల్లం, పంచదార తయారీ యూనిట్లు, మొక్క జొన్న, పండ్ల రసాల తయారీ యూనిట్లకు రూ.50 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉంది.

పరిమితి.. రాయితీ ఇలా..

పరిశ్రమను బట్టి రూ.లక్ష నుంచి రూ.కోటి వరకు రుణ సదుపాయం కల్పిస్తారు. రూ.పది లక్షల వరకు ఎలాంటి హామీ అవసరం లేదు. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు పది శాతం పెట్టుబడి పెడితే చాలు. ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందిస్తుంది. పొదుపు సంఘాల మహిళలకు రూ.40 వేల చొప్పున సాయం అందిస్తారు. ఇక రాయితీ విషయానికొస్తే ఆయా యూనిట్లకు సంబంధించి యంత్రపరికరాల కొనుగోలు, షెడ్ల ఏర్పాటు, విద్యుద్దీకరణ, శీతలీకరణ వంటి సదుపాయాల ఏర్పాటుకు 35 శాతం రాయితీతో రుణాలు అందిస్తారు.

దరఖాస్తు చేయాలి ఇలా..

యూనిట్ వివరాలతో ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీ:///పీఎంఎఫ్ఎంఈఏపీ.ఓఆర్‌జీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆధార్, పాన్‌కార్డు, యూనిట్, చిరునామా ధ్రువీకరణ పత్రం, యూనిట్ నిర్వహణ భవనం, ఆరు నెలల బ్యాంకు లావాదేవీల వివరాలు, యంత్రాలు, షెడ్ కొటేషన్లు అప్‌లోడ్ చేయాలి. పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా రిసోర్సుపర్సన్(డీఆర్పీ)లను కలవవచ్చు.

ఫుడ్ ప్రాసెసింగ్‌లో సువర్ణ అవకాశం

చిన్నతరహా పరిశ్రమల వ్యాపారులకు ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ఒక సువర్ణావకాశం. 18 సంవత్సరాల పైబడినవారు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో తమ పరిశ్రమ అభివృద్ధి లేదా నూతన పరిశ్రమల స్థాపన చేసేవారు అర్హులు. జిల్లాలో 126 యూనిట్ల లక్ష్యం కాగా, ప్రస్తుతం 56 గ్రౌండ్ అయ్యాయి. 36 బ్యాంకు ప్రతిపాదనలకు పంపాం. **- సిరిల్, ఉద్యానశాఖాధికారి, కాకినాడ జిల్లా**

దివ్యాంగులూ.. టెన్షన్ వద్దు!



- 10 విద్యార్థులకు రాయితీలు
- ఉత్తీర్ణత మార్కులు తగ్గింపు
- పలు సబ్జెక్ట్‌లు మినహాయింపు
- దరఖాస్తు చేస్తే సౌకర్యాలు

సామర్లకోట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక మినహాయింపులు, రాయితీలు, సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా సహితవిద్య సమన్వయకర్త గిరిప్రసాద్ తెలిపారు. సామర్లకోటలో శనివారం ఆయన మాట్లాడారు. జిల్లా విద్యాశాఖాధికారి (ఏపీసీ) పిల్లి రమేష్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీచేశారని తెలిపారు.ముందుగా ఆయా పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థులు పేర్లు నమోదు చేసుకుంటే ఈ రాయితీలను పొందవచ్చన్నారు.

ముందు ఇలా చేయండి..

పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందించే సదుపాయాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఈ ప్రయోజనాలు పొందేందుకు సదరం వైకల్య ధ్రువీకరణ పత్రం, సివిల్ అసిస్టెంట్ సర్జన్ అందించిన మెడికల్ సర్టిఫికెట్‌గానీ అందజేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు నామినేషన్ రోల్స్ పంపే సమయంలో దివ్యాంగ విద్యార్థులకు సంబంధించి ఆయా వైకల్య కోడ్ నమోదు చేసి పంపితే వారి వైకల్య ఆధారంగా మినహాయింపులు ఇచ్చిన సబ్జెక్ట్ మినహా మిగిలిన సబ్జెక్ట్‌లకు ఓఎంఆర్ షీట్లు మాత్రమే పరీక్ష కేంద్రాలకు పంపిస్తామని తెలిపారు.

రాయితీలు ఇలా..

- దివ్యాంగ విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా రవాణా, ఇతర ఏర్పాట్లు చేస్తారు.
- శారీరక దివ్యాంగులైన విద్యార్థులకు ఏదైనా ఒక భాష పరీక్ష రాయకుండా మినహా యింపు ఇస్తారు. మిగిలిన వాటిల్లో 35 మార్కులు సాధించాల్సి ఉంటుంది.
- అంధులకు ఒక భాష నుంచి మినహాయింపు ఇవ్వగా మిగిలిన పరీక్షల్లో కనీసం 20 మార్కులు సాధించాల్సి ఉంటుంది.
- వినికిడి లోపం ఉన్న వారికి రెండు భాషల పరీక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. వీరు మిగిలిన నాలుగు సబ్జెక్టుల్లో 20 మార్కులు తెచ్చుకుంటే ఉత్తీర్ణులే.
- మాటలోపం ఉన్న విద్యార్థులు ఆరు సబ్జెక్ట్‌లలో 20 మార్కులు తెచ్చుకోవాలి.
- మానసిక వికలాంగులైన విద్యార్థులు అన్ని పరీక్షలు రాయాలి. అయితే అన్నింటిలో 10 మార్కులు చొప్పున సాధిస్తే పాస్.
- పక్షవాతం,కుష్ఠు వ్యాధులతో బాధ పడుతున్న వారు,మరగుజ్జులు,యాసిడ్‌దాడికి గురైన వారు.. ఏదైనా ఒక భాష నుంచి మినహాయింపుతో బాటు మిగిలిన పరీక్షల్లో 10 మార్కులు సాధిస్తే సరిపోతుంది.
- అభ్యసన వైకల్యం ఉన్నవారికి ఆంగ్లం నుంచి మినహాయింపు ఇచ్చారు. మిగిలిన వాటిల్లో 15 మార్కులు సాధిస్తే సరిపోతుంది.
- అంధులు, చేతులకు సంబంధించిన వైకల్యం ఉన్నవారు ఎమ్మార్, సీపీ, న్యూరో, సమస్యలతో చేతులు పనిచేయని వారికి ఒక సహాయకుడిని కేటాయించి పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు.వీరికి అదనంగా గంట ఇస్తారు.
- దివ్యాంగ విద్యార్థులకు అవసరం మేరకు వివిధ పరికరాలు, కుర్చీలు, కంటి అద్దాలు, కాలిక్యులేటర్లు, శ్రవణ యంత్రాలు, కృత్రిమ అవయ వాలు, సహాయకులను వెంట తెచ్చుకునేందుకు ముందుగా దరఖాస్తు చేసుకుంటే అన్నింటికీ అనుమతి లభిస్తుందని సహిత విద్య సమన్వయకర్త గిరిప్రసాద్ తెలిపారు.

రైతుల ఖాతాల్లో రూ. 194 కోట్లు జమ

- ఇప్పటిదాకా 89,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజరు దేవులునాయక్

సామర్లకోట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో శనివారం సాయంత్రం నాటికి 89,600 మెట్రిక్ టన్నుల మేర ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన 269 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేశామని సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజరు దేవులునాయక్ చెప్పారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు సంబంధించి 5.03 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. వర్షాలు కురిసి రైతులు తమ ధాన్యాన్ని భద్రపరిచేందుకు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా జిల్లావ్యాప్తంగా 46 డ్రయ్యర్లు పనిచేస్తున్నాయన్నారు. అలాగే జిల్లావ్యాప్తంగా 106 రైస్‌మిల్లుల నుంచి రూ. 182 కోట్ల మేర బ్యాంకు గ్యారెంటీలు ఇప్పటికే స్వీకరించామన్నారు. ఆయా మిల్లుల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉండే విధంగా 1,766 రవాణా వాహనాలను ఏర్పాటుచేశామన్నారు. సామర్లకోట మండ లంలో 272 రవాణా వాహనాలను అందుబాటులో ఉంచామన్నారు. వీటివల్ల ధాన్యం రవాణాకు ఎటువంటి అంతరాయం జరగదన్నారు. శనివారం సాయంత్రం వరకూ జిల్లావ్యాప్తంగా కొనుగోలు చేసిన ధాన్యం 89వేల 600 మెట్రిక్‌టన్నులు కాగా వీటికి సంబంధించి ఇప్పటికే రూ. 194 కోట్ల మేర సొమ్ములను రైతుల ఖాతాల్లో నేరుగా జమచేయడం జరిగిందన్నారు. శనివారం ఒక్కసారిగా రూ.153 కోట్ల మేర సొమ్ములు విడుదల కావడంతో దాదాపు ధాన్యం సరఫరా చేసిన రైతులందరి ఖాతాల్లో సొమ్ములు జమ అయ్యినట్టేనన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి చివరి గింజవరకూ కొను గోలు చేస్తుందని, రైతులు ఏమాత్రం అపోహలకు గురికావద్దన్నారు. ప్రభుత్వం కొనుగోలుచేసిన ధాన్యానికి చెందిన రైతులకు 24 గంటల లోగా రైతు ఖాతాల్లో సొమ్ములు జమ అవుతుందని చెప్పారు. రైతులకు ఎక్కడైనా ఇబ్బంది ఎదురైనా, ధాన్యం రవాణాలోనూ, డబ్బులు జమకావడంలోనూ సమస్యలుంటే జిల్లాలో కమాండ్ కంట్రోల్‌రూం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 8886903611 హెల్ప్ లైన్‌కు రైతులు ఫోన్ చేసిన వెంటనే సంబంధిత మండల అధికారులకు సమాచారం చేరవేసి సమస్య స్వభావాన్ని బట్టి వెంటనే చర్యలు తీసుకునే విధంగా వ్యవస్థను బలోపేతం చేశామని డీఎం దేవులునాయక్ చెప్పారు.



పిఠాపురంలో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్

పేదలకు విద్యను దూరం చేస్తున్న నూతన విద్యావిధానం : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ప్రారంభం.. పిఠాపురంలో భారీ ప్రదర్శన

పిఠాపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భారతవిద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా మహాసభలు పిఠాపురంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, సభ్యులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉప్పాడ సెంటర్‌లో నిర్వహించిన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ కేంద్రం తీసుకువచ్చిన నూతన విద్యావిధానంతో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ఈ విధానం వల్ల రాష్ట్రంలో పలు పాఠశాలలను ప్రభుత్వం ఇప్పటికే మూసివేసిందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలు ప్రస్తావిస్తున్న సంఘాలను పాఠశాలల్లోకి అనుమతించబోమన్న ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరికీ ఉచిత విద్యను అమలు చేయాలని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులతో మాక్ అసెంబ్లీలు నిర్వహిస్తున్న ప్రభుత్వం విద్యాసంస్థల్లో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గంగా సూరిబాబు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన పిఠాపురంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, పరాయిపంచన ఉన్న గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని, సిద్ధూ, జిల్లా నాయకులు సాయిత్, అమృత, నాని, సంతోష్, జైరామ్, వడ్డి కాసులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మహాసభల సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన ప్రదర్శన

అంతా ఆన్‌లైన్...

- సత్యదేవుడి సన్నిధిలో భక్తుల సౌలభ్యం కోసం అన్నిసేవలు, ప్రసాదాలకు ఆన్‌లైన్ సౌకర్యం
- ఏపీటెంపుల్స్.ఓఆర్‌జీ వెబ్‌సైట్ లేదా మనమిత్ర వాట్సాప్ 9552300009 ద్వారా టిక్కెట్ల బుకింగ్

7

ప్రపంచ కరెన్సీ అంతా ఇక్కడే..


ప్రపంచంలోని 65దేశాల కరెన్సీ నోట్లు, నాణేలు

● 65 దేశాల నోట్లు, నాణేల ప్రదర్శన
● 50 దేశాల పోస్టల్ స్టాంపులు, కవర్లు సేకరించి ప్రదర్శించిన పవర్‌ప్లాంటు ఉద్యోగి ● ఆసక్తికరంగా తిలకించిన విద్యార్థినులు

ప్రపంచంలోని పలు దేశాల కరెన్సీ అంతా ఒకచోటకు చేరింది. ఒకే రీతిలో పోస్టల్‌కు వినియోగించే స్టాంపులు, కవర్లును ప్రదర్శం చారు. ఒక పవర్‌ప్లాంటు ఉద్యోగి చిన్ననాటి ఆసక్తితో చేసిన ఈ సేకరణ అబ్బురపరిచేలా ఉంది. సేకరించడమేగాక వాటిని విద్యార్థు లకు ప్రదర్శిస్తూ ఇటువంటి సేకరణలపై వారికి ఆసక్తి కలిగించే ప్రయత్నం చేశారు.

(గొల్లప్రోలు-ఆంధ్రజ్యోతి)

ఒకరి వద్ద ఆ దేశానికి సంబంధించిన అన్ని రకాల కరెన్సీ, నాణేలు అందుబాటులో ఉండవు. అటువంటి 65 దేశాలకు చెందిన కరెన్సీ, నాణే లను సేకరించారు. ఇవే కాదు 50దేశాలకు చెందిన పోస్టల్ కవర్లు, స్టాంపులు సేకరించి భద్రపరిచి అందరికీ ప్రదర్శిస్తూ అవగాహన కల్పిస్తున్నారు పిఠాపురం పట్టణంలో నివాస ముంటున్న ఎంఏ చంద్రశేఖర్. తమిళనాడుకు చెందిన వీరి కుటుంబం తండ్రి పిఠాపురం షుగర్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేసి సమయంలో ఇక్కడ స్థిరపడింది. చంద్రశేఖర్ నెల్లూరులోని పవర్‌ప్లాంటులో మెకానికల్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఈయన చిన్నతనం నుంచి ఎవరైనా నా ఇచ్చిన నోట్లు, నాణేలు భద్రపరిచే వారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రదేశాలకు వెళ్లిన చిన్నప్పుడు కరెన్సీ చూసి వాటిని సేకరించే వారు. అన్నిదేశాల కరెన్సీ సేకరిస్తే బాగుంటుం దని ఆసక్తితో సేకరించడం మొదలుపెట్టారు. 2006 నుంచి మొదలుపెట్టి 65 దేశాల కరెన్సీ, నాణేలు సేకరించారు. కనీసం 150 దేశాల కరెన్సీ సేకరించే లక్ష్యంతో ఉన్నారు. అదేవిధం గా 50దేశాల్లో వినియోగించే పోస్టల్ కవర్లు, స్టాంపులు సేకరించారు. మనదేశంలో 1962-67 మధ్యకాలంలో చలామణిలో ఉన్న నోట్లతోపాటు టిప్పు సుల్తాన్ కాలంలో చలామణిలో ఉన్న నాణేలు, స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి చలా మణిలో ఉన్న నాణేలు సేకరించారు.


వివిధ దేశాల కరెన్సీ, నాణేలు, పోస్టల్‌స్టాంపులను తిలకిస్తున్న గొల్లప్రోలు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు


టిప్పుసుల్తాన్ కాలం నాటి నాణేలు


1962-68 మధ్య చలామణిలో ఉన్న రూ. 10 నోటు

పాఠశాలల్లో ప్రదర్శన

కరెన్సీ రూపాంతరం చెందిన విధానం గురిం చి విద్యార్థులకు అవగాహనకల్పించాలనే లక్ష్యం తో పాఠశాలల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేయా లని నిర్ణయించుకున్నారు. వివిధదేశాల కరెన్సీ, పోస్టల్ స్టాంపులు, కవర్లు గురించి వివరించడం తో పాటు తాను ఎలా సేకరించానో చెప్పడం ద్వారా వారిలోనూ దీనిపై ఆసక్తి కలిగించాలని ప్రయత్నిస్తున్నారు. గొల్లప్రోలు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచే సిన ఈ ప్రదర్శనను విద్యార్థినులు ఆసక్తిగా తిలకించారు.


వివిధ దేశాల పోస్టల్ స్టాంపులు, కవర్లు

చిన్ననాటి నుంచే ఆసక్తి కలిగింది

● ఎంఏ చంద్రశేఖర్, పవర్‌ప్లాంటు ఉద్యోగి, పిఠాపురం



చిన్నతనంలో ఎవరైనా బంధువులు వచ్చినా, ఇతర ప్రాంతాలకు వెళ్లినా నాణేలు, కరెన్సీ నోట్లు ఇచ్చేవారు. వలువారు దగ్గర వివిధ రకాల కరెన్సీ నోట్లుచూసి వాటిని సేకరించాలనే ఆసక్తి కలిగింది. 2006 నుంచి ఇలా సేకరణ ప్రారంభించి 65 దేశాల కరెన్సీ, 50 దేశాల పోస్టల్ స్టాంపులు సేకరించడా ను. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా, ఇతర దేశాల్లో ఉన్న స్నేహితులతో మాట్లాడినా వారి వద్ద ఉన్న వైవి ధ్యమైన కరెన్సీ కవర్లు గురించి అడుగుతాను. వాటిని ఇమ్మని ఇచ్చిన భద్రపరుస్తాను. ఉద్యోగం చేస్తున్న నేను సెలవులకు వచ్చినప్పుడు ప్రభు త్వ పాఠశాలల్లో ప్రదర్శనలు ఏర్పాటుచేసి వాటి ని విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నాను. ఇది ఎంతో శ్రమ, వ్యయంతో కూడుకున్న పని అయినా అందులో ఉన్న సంతృప్తి ఇంకా కొనసాగించేలా చేస్తోంది.

పెట్రోలు లూజు అమ్మకాలు కొదండోయ్

● వీధికుక్కల బెడద నుంచి బయట పడేందుకు..
● ప్రతీ ఇంటి ముందు వేలాడుతున్న బాటిళ్లు





అమలాపురం కామాక్షి పీఠం వీధిలో ఇంటి కిటికీలకు వేలాడుతున్న ఎరుపురంగు ఫుడ్‌కలర్ కలిసిన నీళ్ల బాటిళ్లు

అమలాపురంరూరల్, నవంబరు 28(ఆంధ్ర జ్యోతి): అమలాపురం పట్టణంలోని ప్రధాన వీ ధుల్లో పెట్రోలు లూజు అమ్మకాలు పెరిగిపో యాయా. జిల్లాలో ఎక్కడపడితే అక్కడ పెట్రో లు లూజు అమ్మకాలు విచ్చలవిడిగా జరిగిపో తున్నాయా. లూజు పెట్రోలు కోసం ఎందరో వా హనదారులు ఆయా ఇళ్ల వద్ద వాహనాలు ఆపి పెట్రోలు అడగడం నిజం కాదా. అవి పెట్రోలు లూజుకు అమ్మకాల బాటిళ్లు కాకపోతే మరేమి టి అని ఎవరికైనా సందేహం వస్తోంది. పెట్రో లు లూజు అమ్మకాల మాదిరిగానే ఇళ్ల ప్రహరీ గోడలపైనా కిటికీలకు వేలాడుతున్న ఆ ప్లాస్టిక్ బాటిళ్లు ఏమిటో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగ క మానదు. వీధి కుక్కల బెడద నుంచి బయట పడేందుకు ఇళ్ల యజమానులే కాదు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు ఈ తరహాలో ఎ రుపురంగు ఫుడ్ కలర్ కలిపిన నీరున్న బాటిళ్ల ను వేలాడ దీస్తున్నారంటే కుక్కల బెడద ఏ స్థా యిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇదేదో అమ లాపురం పట్టణానికి మాత్రమే పరిమితమను కుంటే పొరపాటే. అమలాపురం రూరల్ మండ లం ఈదరపల్లి, పేరూరు, అంబాజీపేట, ఇలా ఎక్కడపడితే అక్కడ ఇళ్ల ముట్టూ ఎరుపురంగు నీళ్ల బాటిళ్ల రోడ్ల పక్కన దర్శనమిస్తున్నాయి.

దేశ అత్యున్నత న్యాయస్థానం కల్పించుకున్నా..

దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వీధి కు క్కల బెడద ఒకటి. అందుకే దేశ అత్యున్నత న్యాయస్థానం కల్పించుకుని మరీ ప్రత్యేక ఆదే శాలను జారీ చేసింది. కొవిడ్ సమయంలో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు అధికా రిక లెక్క లు చెబు తున్నాయి. వీధికుక్కల బె డదను నియం త్రించేందుకు ప్రభుత్వ రంగా ఇప్పటికే ప్రాథమిక చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా వీధి కుక్కలకు కుటుంబ ని యంత్రణ ఆపరేషన్లు చేయడంతోపాటు యాం టీ రేబిస్ వ్యాక్సిన్లు వేస్తున్నారు. కానీ ఈ పను లు మండలాలకి జరుగుతున్నాయి. రేబిస్ సో కిన కుక్కలతోపాటు దాడులకు తెగబడే ప్రమా దకరమైన కుక్కలను ప్రత్యేక షెల్టర్లకు తరలిం చాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం సైతం ప్ర త్యేక ఆదేశాలు ఇచ్చింది. అందుకు తగ్గ ఏర్పా ట్లు ఎక్కడా చేపట్టలేదు. వీధి కుక్కల నియంత్ర ణ పట్టణాలకే పరిమితం కావడంతో గ్రామాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. మరి వీటి నీ ఎప్పటికి నియంత్రించనున్నారు. అందుకే మా కుక్కల బెడద నుంచి బయటపడేందుకు ఎరుపురంగు కలిపిన నీరున్న ప్లాస్టిక్ బాటిళ్లను వేలాడదీయడం పల్లెసీమల నుంచే ప్రారంభ మైంది. ఈ బాటిళ్లను వేలాడదీయడంవల్ల క్క కుల బెడద చాలా వరకు తగ్గిందని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు.

కుక్కలకు ఎరుపురంగు ఫోబియా ఉండవచ్చు

● డాక్టర్ ఎల్.వియారెడ్డి, అమలాపురం పశుసంవర్థకశాఖ సహాయ సంచాలకుడు

కుక్కల బెడద నుంచి బయట పడేందుకు ఎ రుపురంగు కలిపిన నీ రున్న బాటిళ్లు పలు ప్రాంతాల్లో చూస్తున్నాం. ఎరుపురంగు అంటే కు క్కలకు ఫోబియా ఉండొచ్చు. ఎందుకంటే మ రీ ఏ ఇతర రంగు కలిపిన నీటిని ఎవరూ వా డడం లేదు. ఇది మూఢనమ్మకమని కొట్టి పా రేయలేము. ఎరుపురంగు బాటిళ్లను చూసి కు క్కలు దరిదాపులకు రావడం లేదని ఇప్పటికే చాలామంది చెప్పారు.

డాక్టర్ అర్చనకు ఉత్తమ సేవా పురస్కారం



జీజీహెచ్(కాకినాడ), నవంబరు 29 (ఆం ధ్రజ్యోతి): గొల్లలమామిడాడరూరల్ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ శివకోటి అర్చనకు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కారం వరిం చింది. 2017సెప్టెంబరు నుంచి 2025 జూన్ మధ్య కాకినాడ జీజీహెచ్‌లోని ఫ్యా మిలీ ప్లానింగ్ సెంటర్‌లో మెడికల్ ఆఫీస ర్‌గా పనిచేస్తున్నప్పుడు 3,918 మంది గర్భిణులకు ట్యూబెక్టమీ ఆపరే షన్లు చేశారు. వారిలో 75 మంది హెచ్‌ఐవీ గర్భిణులకు కూడా ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఆమె అందించిన ఈ సేవ లను ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీశాక్స్) గుర్తించి అవార్డును ప్రదానం చేయనుంది. డిసెంబరు 1వ తేదీన ఎయిడ్స్ డే సందర్భంగా డాక్టర్ అర్చన విజయవాడలో ఈ అవార్డును అందుకో నున్నారు. ఈమెను ఆరంభించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి అభినందించారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం


స్వామివారి నిత్యాన్నదానికి రూ.లక్ష విరాళం అందిస్తున్న రుద్రరాజు గంగరాజు

అంతర్వేది, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటై న అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం అనం తరం నిత్యాన్నదాన ట్రస్టుకు మలికిపురం మండలం లక్కవరానికి చెందిన రుద్రరాజు గంగరాజు సోదరి రుద్రరాజు సుబ్రహ్మణ్య జ్ఞాపకార్థం రూ.లక్ష విరాళంగా అందించారు. విరాళ దాతకు ఆలయ ఏసీ ఎంకిటేశ్వర ప్రసాద్ స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందించారు.

గ్రామాల్లో పీఎంపీ, ఆర్‌ఎంపీలు కీలకం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ పురందేశ్వరి

రాజానగరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీ, ఆర్ఎంపీల సేవ లు కీలకమని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పు రందేశ్వరి పేర్కొన్నారు. ఏపీ జేఏసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ఆరోగ్య ఆం ధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల పాత్ర అనే అంశం రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో శనివారం ని ర్వహించిన సమావేశానికి ఆమె విచ్చే సి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందుతున్నా యంటే గ్రామీణ వైద్యుల వల్లేనని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆరోగ్య సంరక్షణలో వైద్యసే వలు అందించేది వారేనని అన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నా రు.ఆర్ఎంపీలు, పీఎంపీలు ఎప్పటికప్పుడు అను భవజ్ఞులైన వైద్యుల వద్ద శిక్షణ తీసుకుంటూ ఆధునిక విధానాలను తెలుసుకోవాలని సూచించా రు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడు తూ ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రజల ఆరో గ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సమా

రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి

జంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ముమ్మి డివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడు తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల్లో పీఎంపీ, ఆర్ఎంపీలు పాల్గొని ప్రజల్లో జాగృతం చేయా లని పిలుపునిచ్చారు. కొత్తపేట ఎమ్మెల్యే బండా రు సత్యానందరావు మాట్లాడుతూ గ్రామీణ వై ద్యులు పేదల పాలిట దైవాలని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కేజీ గోవిందరెడ్డి, జీఎస్ ఎల్ వైద్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భా స్కరరావు, జేఏసీ గౌరవాధ్యక్షుడు జనార్దన్, జీ ఎస్ఎల్ క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ తరుణ్, జేఏసీ గౌరవ సలహాదారు లంక ప్రసాదరావు, అడ్వైజర్ ఎవీఎల్ రావు, రాష్ట్ర నాయకులు కంటా ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష బిల్వార్చన


మహాసంస్థానంలో శ్రీపాదశ్రీవల్లభులు

పిఠాపురంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు

పిఠాపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా శ్రీపాదశ్రీవల్లభ జన్మస్థానంగా ప్రసిద్ధి గాంచిన పిఠాపురంలోని శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానంలో జరుగుతున్న దత్త జయంతి సప్తాహ మహోత్సవాల్లో భాగం గా రెండో రోజు శనివారం ప్రత్యేక పూజ లు జరిగాయి. శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయస్వామి, స్వనింప సరస్వతులకు లక్ష బిల్వార్చన నిర్వహించారు. వేదపండితుల మం త్రోచ్ఛారణ ల మధ్య ఋత్విక్కులు కార్యక్రమాలు జరి పించారు. ఆం తకు ముందు మ హా గణపతి పూజ, శ్రీపాదశ్రీవల్లభులు కు ఏకాదశి శతరు ద్రాభిషేకం, సహ స్ర నామార్చన, రు త్విక్కులతో దత్త మూలమంత్ర అనుష్ఠానం, అగ్నిప్రతిష్ఠాపన, దత్తమంత్ర హోమం, వివిధ హారతులు. స్వా మికి పల్లకిసేవ నిర్వహించారు. పూజారి కార్యక్ర మాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి అరి నా జన్య పాల్గొన్నారు.


శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్న రుత్విక్కులు

దత్తాత్రేయుడి సహస్ర తామర పుష్పార్చన

పాదగయ క్షేత్రంలో స్వయంభూ దత్తాత్రే యస్వామి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా శనివారం సహస్ర తామర పుష్పార్చన నిర్వహిం చారు. సాయంత్రం పుష్పార్చన అనంతరం పుష్పాలతో దత్తాత్రేయస్వామిని అలంకరింపచే చారు. ఉదయం మహాగణపతిపూజ, కలశస్థాప నలు, రుత్విక్‌వరణాలు, పంచామృతాభిషేక సహిత రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, రుత్విక్‌లతో దత్త మాల మంత్ర అనుష్ఠానం, అగ్నిప్రతిష్ఠాపన, దత్తమాల మంత్రహోమాలు, మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్, సూపరింటెం డెంట్ పెదిరెడ్ల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నెట్‌బాల్ పోటీలకు జట్లు ఎంపిక

పాలకొడేరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగే నెట్‌ బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడే అండర్-14 బాలుర, బాలికల జట్లును శని వారం ఎంపిక చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో పరిశీలకురాలు కల్పన, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు సునీల, మల్లేశ్వరరావు, పీడీలు చిట్టిబాబు, ఖు ద్దూస్, విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగాయి.

బాలికల జట్టు: బి.లాస్య (విశాఖపట్నం), ఎస్.వెంకట నాగవాణి ఈశ్వరి (విశాఖపట్నం), పల్లి శ్రీగాయత్రి (విశాఖపట్నం), పెన్మెట్టి బిం దుశ్రీ మంజు (పశ్చిమగోదావరి), పీవ సుందర (పశ్చిమగోదావరి), యండమూరి హిన్న (కృ ష్ణా), సీహెచ్. విద్యాలక్ష్మి (తూర్పుగోదావరి), ఎం.ప్రణీత (కడప), ఎంకే కీర్తిక (చిత్తూరు), ఎం.అమూల్య (గుంటూ రు), డి.మోహనీన్ (నె ల్లూ రు), జి.తేజశ్రీ (పశ్చిమ గో దావరి).

బాలుర జట్టు: కెసో హిల్ (విశాఖపట్నం), ఎం. దనుష్ మణికంఠ(విశాఖ పట్నం), పి.చందు వెంకట నిఖిల్ (విశాఖపట్నం), ఎం.వెంకట శ్రీనివాస్ కుమార్ (తూర్పు గోదావరి), కెన్నజెన్ (తూర్పు గోదావరి), కె.ఆంటోని (పశ్చిమ గోదావరి), బి.లోకేష్ (కృష్ణా), ఎం.శ్రీబాబు (నెల్లూరు), కేవి బాబు (గుంటూరు), ఆర్‌.అజయ్‌కుమార్ (వి జయనగరం), టీజే శేషాద్రి (చిత్తూరు), వి.గౌత మ్‌బుద్ధ (పశ్చిమ గోదావరి).


రాష్ట్ర పోటీలకు ఎంపికైన బాలుర జట్టు

శ్రీనివాస.. గోవిందా..


అలంకార రూపంలో వేంకటేశ్వరస్వామి

» వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
» తిరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు
» భారీ లైన్లలో స్వామివారి దర్శనం

ఆత్రేయపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శని వారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామి వారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్ర పుష్పం, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తది తర కార్యక్రమాలు, శాస్త్రోక్తంగా నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. భక్తు లు తిరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి మొ క్కులు తీర్చుకున్నారు. భారీ లైన్ల స్వామివారిని దర్శించుకుని తులాభారాలు, కానుకలు సమ ర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనం తరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ని ర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.56.59 లక్షలు లభించి నట్టు ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. అలాగే స్వామివారి అన్నప్రసాద ట్రస్టుకు విజయవాడకు చెందిన లేల్లపల్లి నారా యణ రావు ఎలా దంపతులు రూ.1,00,116 విరాళం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం తీ ర్థప్రసాదాలను ఆలయ చైర్మన్ ముదునూరి వెంక ట్రాజు అందించారు. ఇది లా ఉండగా ప్రభుత్వం మహిళలకు రాష్ట్రమంతా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించడంతో దేవా లయాలు కళకళలాడుతున్నాయి. వాడపల్లి వెంకన్న ఆలయానికి పలు చోట్ల నుంచి మహి ళలు వచ్చారు. అలాగే వాడపల్లి కొత్త వంతెన నుంచి ఉచిత బ్యాటరీ వాహనాల్లోను మహిళలు గోవిందుడి ఆలయానికి వస్తున్నారు.


వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

నేటి నుంచి తిరునక్షత్ర ఉత్సవాలు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30 నుంచి ఆళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు నిర్వ హించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఆళ్వార్ సన్నిధిలో ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెం బరు 4 వరకూ ఈ ఉత్సవాలు జరుగుతాయని ఉపకమిషనర్ సూర్యచక్రధరరావు తెలిపారు. ప్రతి రోజు సేవాకాలం, ద్రవిడ వేద పారా యణం, పల్లకి సేవ మహోత్సవం, నివేదన, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.


వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆళ్వార్ల సన్నిధి

విద్యార్థి వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



మహాసభలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ కన్వీనర్ రామకృష్ణ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ రాష్ట్రంలో చం ద్రబాబు ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను సమరశీల పోరాటాలతో తిప్పికొట్టాలని పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ అన్నారు. రాజ మహేంద్రవరంలో జరుగు తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల్లో భాగంగా రెండో రోజైన శనివారం జరిగిన కా ర్యక్రమంలో రామకృష్ణ విచ్చే సి మాట్లాడారు. విద్యారంగం లో అశాస్త్రీయ భావజాలాన్ని, మనువాద విధానాలను జొ ప్పిస్తున్నారని, యూనివర్సిటీ లను మతోన్మాద కేంద్రాలుగా మారుస్తూ ప్రగ తి శీల శక్తులపై దాడులకు ఉసిగొల్పుతున్నార ని ఆరోపించారు. పాఠశాల నుంచి యూనివర్సి టీ వరకూ విద్యార్థులు అనేక సమస్యలతో సత మతమవుతున్నారని అన్నారు. పాలకులు మా టలకే తప్ప ఆచరణలో విద్యార్థుల గోడు ప ట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో విఫలమైందని, యు వగళం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి లోకే శ్ ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయన్నా రు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రణ్‌కుమార్ పీడీఎస్‌యూ నిర్మాణ, పోరాటాల రాష్ట్ర ఉద్యమ నిర్మాణ సమీక్షను ప్రవేశపెట్టారు. నా యకులు రఫీ, భాను ప్రసాద్, సిద్ధు, రూపా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ

పెద్దాపురం వాసికి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

న్యూఢిల్లీ, నవంబరు 29(ఆం ధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దా పురం గ్రామానికి చెందిన శ్రీనివాస రావుకు నేషనల్ ఎక్సలెన్స్ అవా ర్డు -2025 దక్కింది. శనివారం న్యూఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి రాందాస్ అథవాలే చేతు ల మీదుగా ఈ అవార్డును అం దుకున్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశంలో స్వచ్ఛ సమానత్వం కోసం పాటుపడే వారికి అంబేడ్కర్ గ్లోబల్ ఫౌం డేషన్ అవార్డులు ప్రకటించింది. వైజయంతి 'గ్లోబల్ మినిస్ట్రీస్' అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు, రాజధ వా రి వృద్ధాశ్రమం నెలకొల్పి అనా థ వృద్ధులకు ఆశ్రయం కల్పిం చినందుకు ఈ అవార్డును అందించింది.




నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజమహేంద్రవరం, నవంబరు 29(ఆంధ్ర జ్యోతి): బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. వీసీ ఆచార్య మునిరత్నం నాయుడు అధ్యక్షత న జరిగే ఈ సమ్మేళనంలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, బొమ్మూరు తెలుగు సాహిత్య పీఠం పూర్వ పీఠాధిపతి, కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య కడప రమణయ్య తదితరులు హాజరుకానున్నారు.



ఎటుచూసినా మంచు!



చలికాలం వచ్చేసింది.. తెల్లారేసరికి పొగ మంచు కమ్మేస్తుంది. ఎటుచూసినా మంచే కనిపిస్తుంది. రాజమహేంద్రవరంలో రహదారితో పాటు రైల్వే బ్రిడ్జిపై మంచుతెర దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి కెమెరా' క్లిక్ మనిపించిందిలా... - స్టాఫ్ ఫొటోగ్రాఫర్ రాజమహేంద్రవరం

మేమూ ఆడేస్తాం..

అమలాపురంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు





చెస్, వాలీబాల్, క్యారమ్స్ ఆడుతున్న దివ్యాంగులు



అమలాపురం టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కళ్లు లేవని కలత చెందలేదు. కాళ్లు లేవని వెనుకడుగు వేయలేదు. దివ్యాంగులు ఎందులోను తక్కువ కాదని నిరూపిస్తూ ముందడగు వేశారు. డిసెంబరు 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి రుద్ర వైకుంఠరావు పర్యవేక్షణలో దివ్యాంగులకు పలు క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ ఏవై శ్రీనివాస్, సూపరింటెండెంట్ యు.రాజు సహకారంతో పోటీలను నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు సకాలంగులకు ధీటుగా క్రీడల్లో రాణించి సత్తా చాటాలని వైకుంఠరావు సూచించారు. విభిన్న ప్రతిభావంతుల్లో మనోధైర్యం పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ క్రీడా పోటీలను ముఖ్య అతిథులు ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 300మందికి పైగా దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ పోటీలు 3 విభాగాల్లో నిర్వహించారు. చెస్, క్యారమ్స్, వాలీబాల్ పోటీలు జరిగాయి. విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సురేష్, డెఫ్ అండ్ డెమ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, సమాఖ్య అధ్యక్షుడు కొనన సత్యసుబ్రహ్మణ్యం, జిల్లా సభ్యులు జె.పరంకుశం, నల్లా నాయుడు ఉన్నారు.

అంతా ఆన్‌లైన్..

- సత్యదేవుడి సన్నిధిలో భక్తుల సౌలభ్యం కోసం అన్నిసేవలు, ప్రసాదాలకు ఆన్‌లైన్ సౌకర్యం
- ఏపీటెంపుల్స్.ఓఆర్‌జీ వెబ్‌సైట్ లేదా మనమిత్ర వాట్సాప్ 9552300009 ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే అవకాశం
- ఈవో వీర్ల సుబ్బారావు

అన్నవరం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో భక్తులు గంటలతరబడి క్యూలైన్‌లలో నిరీక్షణ లేకుండా సేవలన్నింటికీ ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందవచ్చని ఈవో వీర్ల సుబ్బారావు తెలిపారు. వ్రతం టిక్కెట్లు, వసతిగదులు, దర్శనాలు, ప్రసాదాల కొనుగోలు వీటన్నింటికీ ప్రభుత్వ ఆదేశాలు, దేవదాయశాఖ సూచనలతో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. భక్తులు ఆన్‌లైన్ టిక్కెట్లను ఏపీటెంపుల్స్.ఓఆర్‌జీ వెబ్‌సైట్ లేదా మనమిత్ర వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా బుక్‌చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా గోశాల, అన్నదానట్రస్టులకు విరాళాలు అన్ని క్రెడిట్, డెబిట్ కార్డులు, అన్నిరకాలైన యూపీఐ పేమెంట్ల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎటువంటి నిరీక్షణ లేకుండా సంతృప్తిగా దర్శనం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ భక్తుడు సద్వినియోగం చేసుకోవాలని ఈవో సుబ్బారావు కోరారు



తిరుచ్చివాహనంపై విహరిస్తున్న స్వామి,అమ్మవార్లు

సత్యదేవుడికి వేడుకగా ప్రాకారసేవ

అన్నవరం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడికి వారాంతపు సేవయిన ప్రాకారసేవ శనివారం వేడుకగా జరిగింది. ఉదయం 10గంటలకు స్వామి, అమ్మవార్లను ప్రధానాలయం నుంచి మేళతాలాలతో తిరుచ్చివాహనంపై ఆశీనులు గావించి తూర్పు రాజగోపురం వద్దకు తోడ్కొనివచ్చారు. పండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ ముమ్మారు తూర్పురాజగోపురం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. అనంతరం హారతులిచ్చి స్వామి, అమ్మవార్లను ప్రధానాలయానికి తీసుకెళ్లారు.

కుక్కకు మత్తు మందిచ్చి..

ఇంట్లో చోరీ

ల్యాప్‌టాప్, కారుతో పరారీ

కాజులూరు(కరప), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో కాజులూరు మండలం గొల్లపాలెంలోని ఒక ఇంట్లో చోరీ జరిగింది. మరమ్మతులు (రెనొవేషన్) చేస్తున్న ఇంటి గేటు బద్దలు కొట్టి పెంపుడు కుక్కకు మత్తు మందు ఇచ్చి తలుపులు పగులగొట్టి గుర్తు తెలియని దుండగులు లోపలికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న ల్యాప్‌టాప్, కారు కీస్ తీసుకుని కారుతో సహా పరారయ్యారు. ఇంటి యజమాని భగవాన్ గొల్లపాలెం పోలీసుకు ఫిర్యాదు చేశాడు. గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్, క్లూస్‌టీమ్ సీఐ పి.శ్రీనివాసులు బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మత్తు మందు ఇచ్చిన పెంపుడు కుక్కను వెటర్నరీ వైద్యులు పరీక్షించారు. భగవాన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

వాడపల్లి ఆలయంలో భక్తురాలి నెక్లెస్ చోరీ

ఆత్రేయపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఓ మహిళ 20 గ్రాముల బంగారం నెక్లెస్ చోరీకి గురైంది. హైదరాబాద్‌కు చెందిన పున్నపు శివ లక్ష్మి శనివారం వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చింది. ఆలయంలో ప్రదక్షిణ చేస్తుండగా ఆమె పర్సును గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. పర్సులో 20 గ్రాముల బంగారు నెక్లెస్ ఉన్నట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ ఎస్.రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగలు దొరికారు..

- వేర్వేరు చోరీ కేసుల్లో 12 మంది అరెస్ట్
- రూ.59.60 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం
- వెల్లడించిన ఎస్పీ బిందుమాధవ్





వివరాలు వెల్లడిస్తున్న కాకినాడ ఎస్పీ బిందుమాదవ్, నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తును పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

కాకినాడ క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన పలు చోరీ కేసుల్లో 12 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి రూ.59.60 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ జి.బిందుమాధవ్ ఈ వివరాలను వెల్లడించారు.

కేసుల వివరాలివి...

ఇటీవల రద్దీగా ఉండే బస్‌స్టాండ్‌లు, బస్‌స్టాప్‌లలో మహిళలే టార్గెట్‌గా హ్యాండ్‌బ్యాగ్‌లలోని విలువైన వస్తువులను అగంతకులు తస్కరిస్తుండడం పోలీసులకు చాలెంజ్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరిరాజు నేతృత్వంలో జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. తాడేపల్లిగూడెం, యాగరిపల్లి కాలవగట్టుకు చెందిన పాత నేరస్తురాలు 27 ఏళ్ల గేరక వరలక్ష్మి.. ఆమెకు సహకరించిన అదే ప్రాంతానికి చెందిన 20 ఏళ్ల మరసాని సత్యవేణిని అదుపులోకి తీసుకుని విచారించారు. వరలక్ష్మిపై గతంలో సఖినేటిపల్లిలో 2, నూజివీడులో 2, ఏలూరులో 1, తాళ్లపూడిలో 1 పాత కేసులు ఉన్నట్టు ఎస్పీ వెల్లడించారు. వారి నుంచి జగ్గంపేట, తుని, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 4 కేసులకు సంబంధించిన 176 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ప్రత్తిపాడు మెయిన్ రోడ్డులోని సురేష్ జ్యూయలరీ షాపులో ఈ ఏడాది సెప్టెంబరు 24న అర్ధరాత్రి షాపు షట్టర్ పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 11 కిలోల వెండి వస్తువులను దొంగిలించుకునిపోయారు. దీనిపై ప్రత్తిపాడు సీఐ బి.సూర్యఅప్పారావు పర్యవేక్షణలో ఎస్ఐ లక్ష్మీకాంతం బృందాలతో దర్యాప్తు చేపట్టి మధ్యప్రదేశ్‌కు చెందిన డెకాయిట్ ముఠా సభ్యులైన షేక్ ఫక్రుద్దీన్ బిషనై, కేషామెహదా, బారిక్‌సింగ్, రఘూన్ హాటియా, హీరు, మోహర్ కల్లు మెహదాను అరెస్ట్ చేసి 11 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, నెల్లూరుకి చెందిన ఇద్దరు నేరస్తులు అరెస్ట్ కావల్సి ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. అలాగే అన్నవరం, గాయిత్రి కోలని మెట్టకు చెందిన గుత్తిన పవనహరి ప్రసాద్ ఇంటిలో సెప్టెంబరు 4న రాత్రి దొంగలు పడి దోచుకెళ్లారు. ప్రత్తిపాడు, అన్నవరం పోలీసులు ఈ కేసును చేధించి విశాఖపట్నం భీమిలి, చేపల ఉప్పాడకు చెందిన 38 ఏళ్ల చిన్నమాన ఎల్లాజీ అలియాస్ రాజును అరెస్ట్ చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ బిందుమాధవ్ పేర్కొన్నారు. ఈ కీలకమైన కేసులను చేధించిన ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం, అన్నవరం ఎస్ఐ శ్రీహరిబాబు, అడిషనల్ ఎస్ఐ ఎల్.ప్రసాద్, ప్రత్తిపాడు, అన్నవరం పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ కెవి.సత్యనారాయణ, పెద్దాపురం ఎస్‌డీపీవో డి.శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు అంబాజీపేట విద్యార్థిని



మౌనికను అభినందిస్తున్న దృశ్యం

అంబాజీపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని మీసాల మౌనిక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం సాయిరాం, పీడీ కె.ఆదిలక్ష్మి తెలిపారు. జనవరిలో రాజస్థాన్ బర్మర్ పట్టణంలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీల్లో అండర్-19 జట్టులో మౌనిక పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మౌనికను ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, ఎమ్.ప్రకాష్, ఉపాధ్యాయుడు బీ.మూర్తి, పీఈటీలు ఉమామహేశ్వరరావు, సూర్యకుమారి అభినందించారు.

సాఫ్ట్‌బాల్ జట్టులో జి.వేమవరం విద్యార్థులు

ఐ.పోలవరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జాతీయ సాఫ్ట్‌బాల్ జట్టులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జి.వేమవరం జడ్పీ హైస్కూల్ క్రీడాకారులకు స్థానం లభించింది. కడప జిల్లా పులివెందులలో జరిగిన అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బాలబాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. బాలుర విభాగం నుంచి మద్దింశెట్టి వీరవెంకటబాలాదిత్య, కర్రి కాసువర్మ, బాలికల విభాగం నుంచి మందపల్లి ఝాన్సీశ్రీ, పులుసుగంటి కృష్ణదీపిక, చింతా రమ్యశ్రీ ఎంపికయ్యారు. వారు జనవరి 17 నుంచి 21వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. విద్యార్థులను ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సర్పంచ్‌లు నల్ల సుదర్శన్‌రావు, లంకలపల్లి దుర్గాదేవీ మునిరాజు, సొసైటీ అధ్యక్షులు పెంట రవి ప్రసాద్, చిక్కాల శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు చోడిశెట్టి నాగబాబు, చోడిశెట్టి బ్రహ్మానందం తదితరులు అభినందించారు.

యానాంలో భారీగా గుట్కా పట్టివేత

- రూ.4 లక్షల విలువైన ప్యాకెట్ల స్వాధీనం
- వ్యక్తి అరెస్ట్



గుట్కా ప్యాకెట్లు, నిందితుడితో యానాం పోలీసులు

యానాం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): యానాం బైపాస్ 3తూములు సెంటర్లో రూ.4 లక్షల విలువైన 500 కిలోల నిషేధిత గుట్కా ప్యాకెట్లను యానాం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ సురుకుల పంపిణీ వినియోగించిన టాటా ఏసీ వాహనంలో అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్నట్టు గుర్తించారు. యానాం పరిధిలో అమ్మేందుకు విశాఖపట్నం నుంచి వాహనంలో తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. గుట్కా తరలిస్తున్న కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలానికి చెందిన డ్రైవర్ రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. భారీమొత్తంలో గుట్కా ప్యాకెట్లు లభ్యమయ్యాయని ఎస్పీ వరదరాజన్ తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా పట్టుకున్న గుట్కా పట్టుకున్న ఎస్ఐ పూనిత్‌రాజా, బీట్ సిబ్బంది యేసురాజు, యేసుబాబు, హోంగార్డు శివశంకర్, సురేష్‌ను అభినందించారు. దీనిపై కేసు నమోదు చేశారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని యువకుడి మృతి

మరో యువకుడికి తీవ్రగాయాలు

ప్రత్తిపాడు-లంపకలోవ ఆర్‌అండ్‌బీ రహదారిపై ఘటన



ప్రమాదంలో మృతిచెందిన రాంబాబు



గాయపడిన యువకుడు దుర్గాప్రసాద్

ప్రత్తిపాడు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు-లంపకలోవ ఆర్‌అండ్‌బీ రహదారిపై శనివారం రాత్రి విద్యుత్ స్తంభాన్ని మోటార్‌సైకిల్ ఢీ కొన్న ఘటనలో యువకుడు మృతిచెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలంలోని రౌతుపాలెం గ్రామానికి చెందిన ఇంటి రాంబాబు (32) మరో యువకుడు దుర్గాప్రసాద్‌తో కలిసి శనివారం రాత్రి ప్రత్తిపాడు నుంచి రౌతుపాలెం మోటార్‌బైక్‌పై వెళ్తుండగా లంపకలోవ ఇటుకబట్టీల ప్రదేశం వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ లైటింగ్‌కు కంగారుపడి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న ఇంటి రాంబాబు, దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారికి స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అయితే ఇంటి రాంబాబు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీనిపై ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నుజ్జునుజ్జుఅయిన మోటార్‌సైకిల్

విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలి

తుని రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని 18వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ మొహ్మద్ ఆసిఫ్ అన్నారు. శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసేస్ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆసిఫ్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో క్రమశిక్షణ ఉంటుందని, విద్యార్థులు లక్ష్యం చేరే వరకు విశ్రమించకూడదన్నారు. ఎన్‌సీసీ ద్వారా ఉజ్వల భవిష్యత్‌ను దేశ రక్షణ, సమగ్రతకు వినియోగించాలని కోరారు. విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎన్‌సీసీతో అలవడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎస్.భానుమూర్తి పాల్గొన్నారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రదర్శించిన కవాతులు, విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్



ఆకట్టుకున్న ఎన్‌సీసీ విద్యార్థుల విన్యాసాలు

అంగన్‌వాడీ కార్యకర్తకు పాముకాటు

గొల్లప్రోలు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రంలో విధుల్లో ఉన్న కార్యకర్తను పాము కాటు వేయడంతో చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు డాక్టర్ మలిరెడ్డి వెంకట్రాజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 3 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో నెంబరు 2 కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్‌గా ఉన్న కోన లోవకుమారి విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో పాము కాటు వేసింది. సహచర అంగన్‌వాడీ వర్కర్లు, బంధువులు ఆమెను పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం కాకినాడకు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.

కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా

● మూకుమ్మడిగా వైసీపీ కౌన్సిలర్లు గైర్హాజరు
● చైర్‌పర్సన్‌పైనే వ్యతిరేకత


సభ్యులు లేక ఖాళీగా ఉన్న సమావేశం హాలు

సామర్లకోట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కేవలం ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే హాజరుకావడంతో కోరం సభ్యులు లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్ పర్సన్ జి.అరుణ సమావేశంలో ప్రకటించారు. శనివారం సామర్లకోట కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ముందుగా అజెండా పత్రాలను అందజేసినప్పటికీ ఇప్ప టికే రెండు దఫాలు చైర్‌పర్సన్ అరుణపై అవిశ్వాసం నోటీసులు ఇచ్చిన వైసీపీ కౌన్సిలర్లు 25మంది సమావేశానికి హాజరుకాలేదు. సమావేశం ప్రారంభానికి సుమారు అరగంట సమయం వేచి ఉన్నప్పటికీ టీడీపీ కౌన్సిలర్లు బలుసు శ్రీనివా సు, జయలక్ష్మి, టీడీపీలోకి చేరిన పిల్లాడి సత్యవతిలు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం సభ్యులులేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, తదితర అధికారులు సమావేశంహాలు నుంచి వెను దిరిగారు.

పంతాలకు ప్రజాధనం దుర్వినియోగం

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలనిర్వహణ విషయంలో మున్సిపల్ అధికారులు తీవ్రనిర్లక్ష్యంతో ప్రజాధనం, విలువైన సమయం వృథా అవుతుందని పలువురు వాపోతున్నారు. వైసీపీకి చెందిన చైర్‌పర్సన్ అరుణపై సొంతపార్టీకి చెందిన 25 మంది కౌన్సిలర్లు తీవ్ర వ్యతిరేకత తెలియజేస్తూ జిల్లా కలెక్టర్‌కు రెండు దఫాలు అవిశ్వాస నోటీసులు జారీ చేసిన విషయం విదితమే.సొంతపార్టీకి చెందిన మొత్తం కౌన్సిలర్లు తనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ తాను ఎంతమాత్రం తగ్గేదే లేదంటూ అధ్యక్షస్థానంలో ఆశీనుల య్యేందుకు వరుసగా చేస్తున్న ప్రయత్నాలు సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరుతో సమావేశాలను వాయిదా వేయక తప్పట్లేదు. ఇది ఒక విధంగా ఒకేపార్టీకి చెందిన చైర్ పర్సన్ వెర్సెస్ వైసీపీ కౌన్సిలర్ల ఆధిపత్యపోరులో ప్రభు త్వ సాక్షిగా ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయి. సమయంమించిపోకుండా సత్వరం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సముచితమైన నిర్ణయం తీసుకో వాల్సిన అవసరం ఉందని మాజీ కౌన్సిలరు పేర్కొన్నారు.

రూ. 81,600తో మిగులు బడ్జెట్ ఆమోదం


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో హిమమహేశ్వరి

● సామర్లకోట మండల బడ్జెట్ సమావేశం

సామర్లకోట, నవంబరు 29(ఆంధ్రజ్యో తి): సామర్లకోట మండల పరిషత్ బడ్జెట్ సమావేశం శనివారం ఎంపీపీ బి.సత్తిబాబు అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వ హించారు. ఎంపీడీవో కరక హిమమహేశ్వరి మాట్లాడుతూ 2025-26కిగాను బడ్జెట్‌లో అన్ని పద్దులకు రూ.28.69,96,400 వ్యయంగాను, రానున్న 2026-27కి బడ్జెట్‌లో అన్ని పద్దుల ద్వారా ఆదాయంగా రూ.28,70,78,000గాను చూపి రూ.81,600 మిగులు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో ప్రాథమిక విద్యకు, జాతీయ ఉపాధి హామీ పథకానికి, సామాజిక అభివృద్ధికి, విద్య, వైద్యం, వ్యవసాయం, పశు గణాభివృద్ధి, అత్యవసర తాగునీటి సరఫరా వంటి పద్దులకు ఎంతెంత కేటాయిస్తోంది ఎంపీడీవో హిమ మహేశ్వరి వివరించారు. అనంతరం వివిధ శాఖల ప్రగతి తీరును ఆయా శాఖల అధికారులు విశ్లేషించారు. సమావేశానికి అధిక శాతం ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ అధ్యక్షులు గైర్హాజరు కావడంతో బడ్జెట్ సమా వేశం అరకొర కోరం సభ్యుల హాజరుతో మొక్కుబడిగా కేవలం కొద్ది నిమిషాలలో ముగించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, ఎంఈవో పట్టపగలు పుల్లయ్య, ఎంఏవో మురళీధర్, ఐసీడీఎస్ సీడీపీవో జీ. ఉషా పాల్గొన్నారు.

విజిలెన్స్ ఫిర్యాదు క్రెడిట్ మాదే

● టీడీపీ, వైసీపీ సభ్యుల మాటల యుద్ధం
● మునిసిపల్ మేనేజర్‌ను సరెండర్ చేయండి
● ముక్తకంఠంతో కౌన్సిలర్ల డిమాండ్
● వాడివేడిగా పిఠాపురం కౌన్సిల్ సమావేశం


చైర్‌పర్సన్ పోడియం వద్ద బైఠాయించిన రాయపురెడ్డి పావని

పిఠాపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పిఠాపు రం పురపాలకసంఘ పరిధిలో జరిగిన పనుల్లో అవకతవకలపై విజిలెన్స్ విచారణ, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ఆ క్రెడిట్ మాదంటే మాదంటూ టీడీపీ, వైసీపీ సభ్యులు మాటల యుద్ధానికి దిగారు.

పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్‌హాలులో శనివారం చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశం వాడివేడిగా జరిగింది. గత వైసీపీ ప్రభుత్వహయాంలో పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నారని, నాణ్యతలేదని తాము విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు టీడీపీ ఫ్లోర్‌లీడర్ అల్లవరపు నగేష్, కోళ్ల బంగారుబాబులు తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన పనులకు కూడా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. వైసీపీ సభ్యురాలు కోళ్ల లలితాదేవి, ఇతర కౌన్సిలర్లు ఈ అంశంపై తామే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశామని చెప్పుకొచ్చారు. దీనితో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో కోఆప్షన్ సభ్యుడు గండేపల్లి బాబీ మాట్లాడుతూ ఇది ఏపార్టీ ఫిర్యాదు కాదని, విశ్రాంత జడ్జి ఆర్తమూరి మోజెస్ ఫిర్యాదుపై విజిలెన్స్ విచారణ జరిపిందన్నారు. కమిషనరు పి.రాజు మాట్లాడుతూ రూ.7.73కోట్లు పనులకుగానూ రూ.1.27కోట్ల వ్యయంతో జరిగిన అభివృద్ధి పనుల్లో లోపాలను గుర్తించి 9 పనులకుగానూ కాంట్రాక్టర్ల వద్ద నుంచి రూ. 15.35లక్షలు రికవరీ చేయాలని విజిలెన్స్ సూచించిందని తెలిపారు. డబుల్ అసెస్మెంట్ల రద్దుఅంశాన్ని వాయిదా వేయాలని కౌన్సిలర్లు బొజ్జా జగదీశ్వరీ, తలిశెట్టి వెంకటేశ్వరరావులు డిమాండ్‌చేయగా, ఆమోదించాలని నగేష్ పట్టుబట్టారు. వచ్చేనెల 10న కౌన్సిల్ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి దీనిపై చర్చిద్దామని మెజార్టీ కౌన్సిలర్లు సూచించారు. డ్రైవర్స్‌కాలనీలో రూ.60లక్షలతో పైప్‌లైన్ పనులు ప్రారంభించి సగంలో నిలిపివేయడంపై కౌన్సిలర్ బోనాసుల శివ ప్రశ్నించారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని అన్నపూర్ణ, నగేష్‌లు తెలిపారు.

చైర్‌పర్సన్ పోడియం ముందు బైఠాయింపు

19వ వార్డులో పనులు గురించి నాలుగేళ్లుగా అడు గుతున్నా పెట్టడంలేదని, అజెండాకు తీసుకురాకుంటే దీక్ష చేపడతానని వైస్‌చైర్‌పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి హెచ్చరించారు. 29వ వార్డులో ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని పలుమార్లు కోరినా ఇప్పటి వరకూ అజెండాకు తీసుకురాకపోవడాన్ని నిరసిస్తూ కౌన్సిలరు రాయపురెడ్డి పావని చైర్‌పర్సన్ పోడియం వద్ద బైఠాయించారు. టేబుల్ అజెండాకు దీనిని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వచ్చే సమావేశంలో తీసుకువస్తామని చైర్‌పర్సన్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మేనేజర్‌పై చర్యలు తీసుకోవాల్సిందే

కౌన్సిల్ సభ్యుల పట్ల అమర్యాదకరంగా ప్రవర్తిస్తూ, ఉద్యోగులను వేధించడంతోపాటు వాస్తు పేరుతో కార్యాలయం తలుపులు మూసివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న మునిసిపల్ మేనేజరు హరిమోహన్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సరెండర్ చేయాలని టీడీపీ, జనసేన. వైసీపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు లిఖితపూర్వకంగా చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతికి ఫిర్యాదు చేశారు. దీనిపై కమిషనరు రాజు స్పందిస్తూ తాము మేనేజరును తీరు మార్చుకోవాలని సూచించినప్పటికి మార్పు లేదన్నారు.

పేదల సొంతింటి కల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం

● కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పేదల సొంతింటి కల సాకారం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని పర్లోవపేటలో నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాల సముదాయాన్ని ఎమ్మెల్యే కొండబాబు, కార్పొరేషన్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. 950గృహాల నిర్మాణ పురో గతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని బ్లాకులలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేసి త్వతితగతిన పూర్తి చేయాలని సూచించారు. పేదల గృహాలపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం పేదవారి సొంతింటి కల సాకారం చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. జనవరి నెలలో కొన్ని గృహాలను లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కొండబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, టీపీఆర్‌వో శైలజ, టిడ్కో ఎస్‌ఈ గంగరాజు, డీఈ సురేంద్ర, ఏఈ మోహన్ మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత రమేష్, నాయకులు లక్ష్మణరావు, పోలరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక జగన్నాథపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగ పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, రేషన్‌కార్డులు, భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

సాగుకి కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం

సర్పవరంజంక్షన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):సంక్షోభంలో ఉన్న వ్యవసాయ సాగుకి ప్రోత్సాహకంగా అన్నదాత సుఖీభవతోపాటూ అనేక సంక్షేమ పథకాలను ప్రధానిమోదీ, సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని బీజేపీ పార్లమెంటరీ కోఆర్డినేటర్ రంబాల వెంకటేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌లు తెలిపారు. శుక్రవారం తమ్మ వరంలో రైతన్నా..మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతుల ఇళ్లకెళ్లి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మెల్యే నానాజీ ఆధ్వర్యంలో అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.రామకృష్ణ, నండూరి సత్తిబాబు, పాలిక శివ గంగబాబు, మంగరాజు, జనసేనపార్టీ నాయకు లు పాల్గొన్నారు.

'సామాజిక పరిస్థితులపై అవగాహన చేసుకోవాలి'

సర్పవరంజంక్షన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యాభ్యాసంతో పాటూ ప్రజల సా మాజిక, సాంఘిక, ఆర్థిక, జీవన పరిస్థితుల అవగాహన, సేవాభావాన్ని పెంపొందించేం దుకు ఎన్‌ఎస్‌ఎస్ కీలకపాత్ర పోషిస్తుందని అక్నూ ఎంఎస్‌ఎన్ పీజీ క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.ప్రశాంతశ్రీ పేర్కొన్నారు. కాకినాడరూరల్ తిమ్మాపురం అక్నూ ఎంఎస్‌ఎన్ పీజీ క్యాంపస్, ఎన్‌ఎస్‌ఎస్ యూ నిట్-1 ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 29వరకు పెనుమర్తి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముగింపు సేవా కార్యక్రమంలో భాగంగా మెడిక వర్ వైద్య బృందం డాక్టర్ దంత వైద్యులు వి.ప్రత్యూష, వైద్యులు పి. శివరామచరణి, ఆర్.ప్రదీపిక ఆధ్వర్యంలో 120మంది గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పలువురికి ఈసీజీ తీశారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యా ర్థుల సేవలను సర్పంచ్ ఆనంద్‌కుమార్ కొనియాడారు. కార్యక్రమ ంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ యూనిట్ అధికారిణి డాక్టర్ ఎం.శ్రీదేవి, గ్రా మ కార్యదర్శి విజయజాన్సీ, వీఆర్వో శివరామకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

పాస్టర్ కన్నయ్య మృతికి మాజీ ఎమ్మెల్యే వర్మ సంతాపం

కొత్తపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మాయాపట్నంకు చెందిన గెలిలియా క్రీస్తు ప్రార్థనా మందిరం షైలపల్లి జాషువా కన్నయ్య పాస్టర్ శనివారం మృతి చెందారు. టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మృతి చెందిన కన్నయ్య పాస్టర్ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పాస్టర్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పలువురు మత్స్యకారులు, టీడీపీకార్యకర్తలు కన్నయ్యమృతికి సంతాపం తెలియజేశారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం: డీఎస్పీ

సామర్లకోట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):బాల్యం నుంచే మానసిక వికాసం పొందేందుకు క్రీడలు దోహ దపడతాయని పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు పేర్కొన్నారు. సామర్లకోట ఏడీబీ రోడ్డు భాష్యం విద్యాసంస్థలో శనివారం సాయంత్రం విద్యార్థులకు నిర్వహించిన క్రీడాదినోత్సవ వేడుకలను డీఎస్పీ శ్రీహరిరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో హర్డిల్స్, సాక్ రేస్, హాప్‌రేస్, షాట్‌పుట్, ఆర్చరీ, రిలేరేస్ తదితర క్రీడా పోటీలు విద్యార్థుల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ జోనల్ ఇంచార్జి గోవిందరాజు, ప్రిన్సిపాల్ ద్యువీణ, చైర్మన్ రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

'కొత్త చట్టాల్లో అసంఘటిత కార్మికుల భద్రతకు పెద్దపీట'

పిఠాపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నూతన కార్మిక చట్టాల్లో అసంఘటిత కార్మికుల భద్రతకు పెద్దపీట వేశారని ఆల్ ఇండియా పోర్టు ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ చైర్మన్, బీజేఎంసీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫాతుల్లా భాషా తెలిపారు. పిఠాపురంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి అమలులో ఉన్న 29పాత కార్మిక చట్టాల స్థానంలో వీటిని తీసుకురావడం ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఈ చట్టాల ద్వారా కార్మికులందరికీ తప్పనిసరిగా నియమాక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందని, తద్వారా ఉద్యోగ భద్రత ఏర్పడుతుందని తెలిపారు. సమావేశంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రఫీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పప్పు దుర్గారమేష్, బీజేఎంసీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇమామ్, షేక్ మహ్మద్, షేక్ ఖదీర్, పఠాన్, సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'గిరిజన గ్రామాల్లో రోటరీ ప్రాజెక్టులకు కృషి'

కాకినాడసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) : గిరిజన గ్రామాల్లో రోటరీ ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం జరిగిన రోటరీ గోల్డెన్ జూబ్లీక్లబ్ సమావే శంలో కళ్యాణ చక్రవర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ గోపినాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. అనంతరం రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సమావే శంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్‌వీఎస్ రావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, క్లబ్ కాక్యదర్శి సానా ప్రవీణ్, కో శాధికారి ఉదయ్ చక్రవర్తి, బ్లడ్ బ్యాంక్ కార్య దర్శి నల్లమిల్లి మాచారెడ్డి, రోటరీ డిస్ట్రిక్ట్ కార్య దర్శి ఈశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో పిఠాపురం విద్యార్థినుల ప్రతిభ

పిఠాపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విశాఖపట్టణంలో జరిగిన నేషనల్ లెవిల్ కరాటె చాంపియన్‌షిప్ పోటీల్లో పిఠాపురం పట్టణంలోని జగ్గయ్యాచెరువుకాలనీలో గల సాంఘి క సంక్షేమశాఖ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొని ప్ర తిభ చాటారు. వివిధ విభాగాల్లో 7,8వ తరగతి విద్యార్థినులు యు.దుర్గాశ్రీవాణి, బి.సాయి బంగారు పతకాలు సాధించగా, 7వ తరగతి విద్యార్థిని ఏ.సుప్రజ వెండి పతకం, ఎమ్.సత్యసులోచన కాంస్య పతకాన్ని సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు టి.వెంకటరమణను ప్రిన్సిపాల్ పి.సుజాత అభినందించారు.


పతకాలు సాధించిన పిఠాపురం అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు

కాకినాడ

● కాకినాడ సిటీ ● రూరల్ ● పిఠాపురం ● పెద్దాపురం

అసంపూర్తిగా పనులు వదిలేస్తారా!

● గొల్లప్రోలు నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం


సమావేశంలో సమస్యలు ప్రస్తావిస్తున్న కౌన్సిలర్లు

గొల్లప్రోలు, నవంబరు29(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను సగంలో వదిలివేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు కౌన్సిలర్లు తెలిపారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో కౌన్సిలర్ మొగలి దుర్గానందరావు మాట్లాడుతూ 16వ వార్డులో డ్రైన్లు నిర్మించి రోడ్డు పనులు వదిలివేశారని చెప్పారు. దీంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదన్నారు. దీనిపై ఏఈఈ ఆలీషా స్పందిస్తూ వచ్చేవారం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తహసీల్దారు కార్యాలయంవద్ద 30 ఏళ్ల నాటి చెట్టును నరికివేయడం సరికాదని కౌన్సిలర్లు తెలిపారు. పట్టణంలోని రాజు చెరువు వద్ద పడమరవైపు దోబీఘాట్‌కు స్థలం కేటాయించాలని వైస్‌చైర్‌పర్సన్ గంధం నాగేశ్వరరావు, కౌన్సిలరు మైనం భవానీరాజా డిమాండ్ చేశారు. టీడీపీ సభ్యుడు గుళ్ల సుబ్బారావు అభ్యంతరం తెలిపారు. రజకవృత్తిదారుల వినతిని దృష్టిలో ఉంచుకుని ఆమోదించాలని కోఆప్షన్ సభ్యుడు మొగలి జయబాబు సూ చించారు. అనంతరం ఆమోదించారు. నిబంధనలకు అనుగుణంగాకేటాయిస్తామని టీపీవో దీప్తి తెలిపారు. కమిషనరు శ్రీని వాసులు, వైస్‌చైర్‌పర్సన్ అలేఖ్యారాణి పాల్గొన్నారు.

సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం

● ఏఐసీసీ పరిశీలకుడు ఆలీ మేథి

పెద్దాపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ను సంస్థాగత నిర్మాణం ద్వారా బలోపేతం చేద్దామని ఆ పార్టీ జాతీయ పరిశీలకుడు ఆలీ మేథి అన్నారు. పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొని మాట్లాడారు. జి ల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంటున్నామన్నారు. కాం గ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ పూర్వవైభవం కోసం సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పే ర్కొన్నారు. మాదేపల్లి సత్యానందం, పెద్దాపురం కాంగ్రెస్ ఇన్‌చార్జి సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్ పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో కాకినాడ యూనిట్ ఎన్నిక వాయిదా

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో అసోసియేషన్‌కు సంబంధించి జరగాల్సిన కాకినాడ యూనిట్ ఎన్నిక వాయిదా పడినట్లు సంఘ ఎన్నికల అధికారి ఎరుబండి రామకృష్ణ శనివారం రాత్రి విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నిక ఈనెల 30న జరగాల్సి ఉందన్నారు. డిసెంబరు 6వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 14వ తేదీన ఉదయం 10:30నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ ఎలక్షన్‌కు సంబంధించి వివరాలు కాకినాడ ఏపీఎన్జీవో హోమ్‌లోని నోటీస్‌బోర్డులో పొందుపరుస్తామన్నారు.

దంత సమస్యల పరిష్కారం అభినందనీయం

● రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు

పిఠాపురం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలంతా ఆరోగ్యకరమైన పళ్లతో ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో దంత సమస్యల పరిష్కారానికి ఉచిత చికిత్స అందించడం అభినందనీయమని రెడ్‌క్రాస్ ఏపీ చైర్మన్ వైడీ రమారావు అన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో పీ4లో భాగంగా జీఎస్‌ఎల్ ఆసుపత్రి, నియో విద్యాసంస్థలు, ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో పిఠాపురంలోని రెడ్డిరాజా కల్యాణమండపంలో నిర్వహిస్తున్న మెగా దంత వైద్య శిబిరం రెండవ రోజు శనివారం 1500మందికి పళ్లకు సంబంధించి పలు రకాల చికిత్సలు చేశారు. పాఠశాల విద్యార్థులకు ఉచిత డెంటల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోగినేని తరుణ్, చైల్డ్ లేబర్ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి సూర్యనారాయణరాజు, శిబిర నిర్వాహకురాలు, ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ బుర్రా దివ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పురమిత్ర యాప్‌తో సేవలు సులభం

● ఇన్‌చార్జి కమిషనర్ సత్యనారాయణ

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 29(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన కాకినాడ నిర్మాణంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం రేచర్లపేట మెయిన్‌రోడ్డు, వినాయక కేఫ్ రోడ్డు పరిధిలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడిన ఆయన పారిశుధ్యంపై అవగాహనతోపాటు పురమిత్ర యాప్ ఉపయోగంపై సూచనలు అందించారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. పారిశుధ్యం, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు వంటి ఏవైనా పౌర ఇబ్బం దులను పురమిత్ర యాప్ ద్వారా అధికారులు వెంటనే తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తారన్నారు. రైతుబజారు ప్రాంతంలో పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన ఇన్‌చార్జి కమిషనర్ రైతులతో మాట్లాడి మిగిలిపోయిన కూరగాయ వ్యర్థాలను డస్ట్‌బిన్‌లో వేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కేటి సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, శానిటేషన్ సూపర్‌వైజర్ సత్తపునాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సుదర్శన్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బ ంది పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు క్రీడలు దోహదం

● ట్రైబల్ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రమణ


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్‌కు క్రీడలు ఎంతో దోహదపడతాయని ట్రైబల్ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ కేవీ రమణ పేర్కొన్నారు. 69వ ఎస్‌జీఎఫ్ ఆంధ్రప్రదేశ్ అంతర్‌జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా రెండోరోజు శనివారం జరిగిన అండర్-17 రితమిక్ బాలుర, బాలికల పోటీలకు ముఖ్యఅతిథిగా ట్రైబుల్ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రమణ హాజరయ్యారు. అండర్ 17 ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ విజేతలు మొదటి స్థానంలో వీరబాబు(తూర్పుగోదావరిజిల్లా), రెండో స్థానంలో వి.చైతన్య పూర్ణ విఘ్నేష్(గుంటూరు జిల్లా), మూడవ స్థానంలో ఎస్‌కె ముషైర్(గుంటూరుజిల్లా) విజేతలకు డిప్యూటీ డైరెక్టర్ రమణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.సుధారాణి, ఆర్గనైజేషన్ సెక్రటరి పి.శ్రీనివాస్, సీనియర్ పీడీ లంకా జార్జ్, డీఎస్‌ఏ కోచ్ సురేష్ బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పీడీలు దీప్తి, ఎస్తేర్, దుర్గా పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాల పెంపునకు ఫుడ్ ఫెస్టివల్ దోహదం

● ఫుడ్ ఫెస్టివల్‌ని సందర్శించిన డీఈవో రమేష్


బాలికలు తయారు చేసిన ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న డీఈవో రమేష్

సర్పవరంజంక్షన్, నవంబరు 29(ఆంధ్ర జ్యోతి): బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచడమే కాకుండా వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ఫుడ్ ఫెస్టివల్స్ దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఎస్పీ హైస్కూల్ ప్లస్‌లో ప్రధానోపాధ్యాయులు సత్యవేలు శ్రీనివాస్, ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్ ఒకేషనల్ ట్రైనర్ ఆర్. గణేష్‌ల పర్యవేక్షణలో బాలికల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్‌ఫెస్టివల్ కార్యక్రమాన్ని డీఈవో పిల్లి రమేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటూ విద్యార్థుల అభిరుచి, ఆకాంక్షలమేరకు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు ఏర్పాటుచేయడం ద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. ఒకేషనల్ కోఆర్డినేటర్ కరీమ్ సయ్యద్, ట్రైనర్ గణేష్‌లను అభినందించారు. బాలికలు సొంతంగా తయారు చేసిన పలు రకాలైన రుచికరమైన వంటకాలు, ఆహార పదార్థాల ప్రదర్శన తిలకించి, ఆహార పదార్థాల రుచి, నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫుడ్ ఫెస్టివల్లో 8, 9, 10, ఇంటర్ జూనియర్ ఇంటర్ బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వి.మూర్తి, కాలేజి ఇన్‌చార్జి కందుకూరి పాల్‌రాజ్, అడబాల శంకర ప్రసాద్, జగదీష్, సుమన్, నాగార్జున, బాషా, సూరిబాబు, అలెక్సీ తదితరులు పాల్గొన్నారు.

తొలి తిరుపతికి పోటెత్తిన భక్తులు



పెద్దాపురం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొలి తిరుపతి శృంగార వ ల్లభ స్వామి క్షేత్రానికి శనివారం సుమారు 10వేల మందికిపైగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రూ.2,10,333 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. స్వామివారు చందన లేపనాలతో భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. దేవస్థానం చైర్‌పర్సన్‌సంధ్యకృష్ణమూర్తి పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2,84,083

కాకినాడరూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం ఇంద్రపాలెంలోని శ్రీమందేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీల ఆదాయంను శనివారం దేవదాయ ధర్మదాయశాఖ తనిఖీదారుడు వి.పణీంద్రకుమార్ పర్యవేక్షణలో లెక్కించినట్లు ఈవో జోగా సత్యనారాయణ తెలిపారు. హుండీల ఆదాయం 38రోజులకుగానూ మొత్తం రూ.2,84,083 వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఈవోలు వీరభద్రరావు, శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రేపు కాకినాడలో జాబ్ మేళా

కాకినాడ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వికాస ఆధ్వర్యంలో డిసెంబరు 1న కాకినాడలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె. లచ్చారావు తెలిపారు. ఈజాబ్‌మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ ఉద్యోగాలకు ఇంటర్, పీయుసీ, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నిష్ణాతులైన ఫ్రెషర్, ఎక్స్‌పీరియన్స్ కలిగిన 30 సంవత్సరాలలోపు స్త్రీ పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.21,500 నుంచి సంవత్సరానికి రూ.3లక్షల80వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్ ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉదయం సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంవద్దకు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. వివరాలకు 77993 76222లో సంప్రదించాన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సర్పవరం జంక్షన్, నవంబరు 29 (ఆంధ్ర జ్యోతి): తిమ్మాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో డిసెంబరు 1వతేదీన విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ ఎన్.ఉదయభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట న్యూ సబ్‌స్టేషన్ 33 కేవీ న్యూలైన్ ఆర్‌డీఎస్‌ఎస్ వర్క్ నిమిత్తం సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు తిమ్మాపురం, పి.వెంకటాపురం, అచ్చంపేట జంక్షన్, రా యుడుపాలెం గోశాల ప్రాంతంవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

భూమి వివాదంలో న్యాయం చేయాలని కలెక్టరేట్ ఎదుట ఆందోళన

కలెక్టరేట్ (కాకినాడ), నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భూమి వివాదంలో న్యాయం చేయాలని తాళ్లరేవు మండలం చిన్నబొడ్డు వెంకటాయపాలెంనకు చెందిన దండుప్రోలు అభిరామ్ కుటుంబంతో కలిసి శనివారం కాకినాడ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. న్యాయం కోసం వెళితే కోరంగి ఎస్‌ఐ తమపై దాడి చేశారని వీరు ఆరోపి ంచారు. కలెక్టరేట్ ఎదుట ఆందోళన సమయంలో ట్రాఫిక్ స్థంభించడంతో లారీల నుంచి కిందకు దూకేందుకు ప్రయత్నించగా కలెక్టరేట్ ఔట్‌పోస్టులో ఉన్న కానిస్టేబుల్ రమణ అప్రమత్తమై వాహనాలను పూర్తిగా నిలుపుదల చేశారు. అనంతరం అభిరామ్ కుటుంబసభ్యులు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సర్పవరం పోలీసుస్టేషన్‌కు వెళ్లారు.

ఆయిల్ సబ్సిడీ చెల్లించాలని మత్స్యకారుల ఆందోళన

కొత్తపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇటీవల నెలరోజులపాటు నిలిపి వేసిన మత్స్యకారుల బోట్లకు చెల్లించే ఆయిల్ సబ్సిడీని తిరిగి చెల్లించాలని తీరప్రాంత మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. అక్టోబరు 21 నుంచి నవంబరు 22 వరకు ఆయిల్ సబ్సిడీని నిలిపివేయడం, అదే సీజన్‌లో సముద్రంపైకి వేటకు వెళ్లాల్సి రావడంతో సబ్సిడీ లేకుండా ఆయిల్ పోయించుకున్నామని మత్స్యకారులు తెలిపారు. నెలకు 3వేల ఆయిల్ సబ్సిడీ కోల్పోయామని అమీన బాద్‌కు చెందిన మత్స్యకార నాయకులు ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు నెలరోజులపాటు నిలిపివేసినఆయిల్ సబ్సిడీ మరుసటి నెలలో రాదనే సమాచారం తెలియడంతో మత్స్యకారవర్గాలు ఆందోళన చెందుతున్నారని ఆయన చెప్పారు. ఎటువంటి కారణం లేకుండా నెలరోజులపాటు నిలిపివేసిన ఆయిల్ సబ్సిడీని వెంటనే మ త్స్యకారుల ఖాతాలకు జమచేయాలని మ త్స్యకారులు సంబంధితశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మల్లేపల్లిలో 'రైతన్నా మీకోసం'

గండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లేపల్లిలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ గండేపల్లి మండలాధ్యక్షులు పోతుల మోహనరావు పాల్గొన్నారు. వ్యవసాయ సిబ్బందితో రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. ప్రభుత్వ రైతులకు అందిస్తున్న రాయితీలను వివరించారు. తెలగరెడ్డి భద్రరావు, ప్రకాష్, రామకుర్తి నరసింహం, గ్రంధి నాగబాబు ఉన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

అయ్యప్ప స్వాములకు దుప్పట్ల పంపిణీ



అయ్యప్పలతో ఎస్ఈ చిన్న కామేశ్వరరావు, నీరజ దంపతులు

మోతుగూడెం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం ఏపీ జెన్కో లోయర్ సీలేరు సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చిన్న కామేశ్వరరావు, నీరజ దంపతులు శనివారం ఆ గ్రామంలో అయ్యప్ప స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఈ మాట్లాడుతూ ఇంకెవరైనా కొత్తగా వచ్చినా... సోమవారం వాళ్లకి కూడా పంపిణీ చేస్తానన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి పెంటకోట సత్తిబాబు, ప్రధాన అర్చకుడు పవన్, గూగుల్ రవి సాయి, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో రాజు, తదితరులు

ఎటపాక, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నల్లకుంట గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన డివిజన్‌స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీలకు 28 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో సరియం రాజు పాల్గొని ప్రారంభించారు. క్రికెట్ (పురుషులు) విభాగం నుంచి 14 ఉపాధ్యాయులు ఎంపికవ్వగా, త్రోబాల్ (మహిళల) విభాగం నుంచి 12 మంది మహిళా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వీరు డిసెంబరు 13, 14 తేదీల్లో రంపచోడవరంలో జరిగే డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ క్రీడా పోటీలు ప్రారంభం



వై.రామవరంలో పోటీలు ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

వై.రామవరం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభించారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశాలతో ఈ క్రీడలు ప్రారంభించినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. పురుష ఉపాధ్యాయులు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులు త్రో బాల్ విభాగాల్లో మండల స్థాయిలో పోటీల్లో పాల్గొంటారని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో 2 జగన్నాథరావు, పీడీ మంగాయమ్మ, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న జడ్జి మురళి గంగాధరరావు

రంపచోడవరం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగొండ ఆశ్రమ బాలకల పాఠశాలలో శనివారం జ్యుడిషియల్ కోర్టు జడ్జి ఎం. మురళి గంగాధరరావు ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక విధులు, బాల్య వివాహ, బాల కార్మిక, పోక్సో తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఇబ్బందులు, అవసరాలు విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల శుభ్రత, తరగతి గదులు, వసతిగృహం నిర్వహణపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు సీహెచ్ సంతోష్‌కుమార్, టి.వీరబాబు, డి.లక్ష్మీనారాయణ, కోర్టు సూపరింటెండెంట్ నాగభూషణం, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రంగురాళ్ల తవ్వకాలను అరికట్టాలి

అడ్డతీగల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): దుప్పులపాలెం, మల్లవరం మామిళ్లను ఆనుకుని ఉన్న తపసికొండ రిజర్వ్ ఫారెస్టు పరిధి డూలి క్వారీలో గత కొద్ది రోజులుగా జోరుగా అక్రమ రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నాయని, వాటిని ప్రోత్సహిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తీగల బాబూరావు డిమాండ్ చేశారు. శనివారం దీనిపై ఆయన ఫారెస్టు అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే అడవిని నాశనం చేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న ముఠాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈయనతోపాటు తదితరులు ఉన్నారు.

ధాన్యంపాలెంలో పారిశుధ్య పనుల పరిశీలన



చెత్త సేకరణపై సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంపీడీవో

అడ్డతీగల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ధాన్యంపాలెంలో శనివారం పారిశుధ్య పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ చేసే కేంద్రాన్ని పరిశీలించారు. తయారీ కేంద్రానికి కరెంటు సదుపాయం, బోరు, బోర్డు లేకపోవడాన్ని గుర్తించి వెంటనే వీటిని 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఖర్చు చేసి, పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ



నర్సింగపేటలో బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు జమాల్‌ఖాన్

చింతూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నర్సింగపేటలో ప్రమాదవశాత్తు మడకం దూలయ్య ఇల్లు శుక్రవారం దగ్ధమైంది. దీంతో ఇంట్లో సామగ్రి మొత్తం కాలిపోయింది. సామగ్రిని రక్షించే యత్నంలో దూలయ్య సోదరుడు రాజు కూడా మంటల్లో చిక్కుకొని గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న చింతూరు మండల టీడీపీ అధ్యక్షుడు జమాల్ ఖాన్ శనివారం వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం వారికి ఆర్థిక సహకారం అందించారు. తదుపరి పేగ సర్పంచ్ చంద్రయ్య బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించి దుప్పట్లు, టార్పాలిన్లు, తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సాల్మన్‌రాజు, సోడె శ్రీను, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

అధికారుల సమన్వయ సమావేశం

గండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో కర్రి హరికృష్ణసత్యరెడ్డి అధ్యక్షతన ఉపాధి హామీ, ఉద్యాన, వ్యవసాయ శాఖ మండల, గ్రామస్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ పంచాయతీలోని ఖాళీ భూముల్లో హార్టికల్చర్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఉద్యానశాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలు... మామిడి, జీడిమామిడి, జామ, పూల సాగుపై 40శాతం రాయితీలు, ఉద్యాన యంత్రీకరణ, ఎస్సీ రైతులకు పవర్ స్ప్రేయర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్ 50శాతం రాయితీలో ఉన్నవాటిని వివరించారు. సమావేశంలో హార్టికల్చర్ అధికారి శ్రీవల్లి, ఏపీవో ఎం.ఆర్ కృష్ణంరాజు, ఉపాధి, హార్టికల్చర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపిక

తొండంగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపాధ్యాయులకు జరిగే క్రీడాపోటీల నిమిత్తం క్రీడాకారుల ఎంపిక శనివారం తొండంగి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్‌లలో టీములను ఎంపిక చేశారు. ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో పీడీలు నర్సింహమూర్తి, వేణుగోపాల్, దొర పోటీలు నిర్వహించి టీమ్‌లను ఎంపిక చేశారు. పెరుమాళ్ళపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాట్రాతి సత్యన్నారాయణ కెప్టెన్‌గా క్రికెట్ టీమ్, ఏవీ నగరం ప్రధానోపాధ్యాయులు టి.గాయత్రిదేవి కెప్టెన్‌గా త్రోబాల్ టీమ్‌లను ఎంపిక చేశారు. మండలస్థాయిలో విజేతలు డివిజన్‌లెవెల్‌లో ఆడాలి.



మండలానికి ఎంపికైన క్రికెట్ టీమ్ సభ్యులు

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవేయాలి

తుని ఎమ్మెల్యే యనమల దివ్య



క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తుని రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేసేందుకు బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పాటుగా టీడీపీ కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో బూత్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల పనితీరుపై సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. వాటిని అధికమించేందుకు సూచనలు చేసి అందరూ సమన్వయంలో పని చేయాలని కోరారు.

పేదలకు అండగా సీఎం సహాయ నిధి

కష్టకాలంలో పేద, మధ్యతరగతి ప్రజానీకానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను తేటగుంట టీడీపీ క్యాంప్ కార్యాలయంలో పలువురు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, అంకంరెడ్డి రమేష్, చొక్కా అప్పారావు, దాడి రాజబాబు, దూలం మురళి, దూలం వీరబాబు ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జగ్గంపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సహకారంతో శనివారం స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి ఎస్ఏఎస్ఎస్, సీసీ ప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. జగ్గంపేట ఎస్ఏఎస్ఎస్ కార్యాలయం ఈ పోటీలు నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ యళ్ల పద్మలత, ప్రాజెక్ట్ మేనేజర్ వాసంశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, సుఖ వ్యాధులు, చికిత్స, ఏఆర్‌టీ మందుల విషయంపై తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఏఎస్ఎస్ సీసీ ప్రివెన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ సిబ్బంది, సత్యనారాయణ, ఏఎన్ఎం సత్యవతి, ఫీల్డ్ వర్కర్ అనిల్ కుమార్, మణికుమారి, సూర్య చక్రవేణి, దేవి, ప్రీఎడ్యుకేషన్, మహిళలు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను యళ్ల పద్మలత అందజేశారు.

పాము, కుక్కకాటుకు అందుబాటులో మెడిసిన్

గండేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ నరేష్

గండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పాము, కుక్కకాటు, కోతి కరిచినా గండేపల్లి పీహెచ్‌సీలో మెడిసిన్ అందుబాటులో ఉందని పీహెచ్‌సీ డాక్టర్ కె.నరేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా పీహెచ్‌సీ సందర్శించవచ్చన్నారు. అత్యవసర సమయంలో కూడా వైద్య సేవలందిస్తామన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభించకుండా సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.

అదృశ్యమైన వివాహిత ఆచూకీ గుర్తింపు

గండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండలం ఎన్టీరాజాపురం గ్రామానికి చెందిన ఒక వివాహిత అదృశ్యమైంది. దీనిపై గండేపల్లి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదుకాగా ఎస్ఐ శివనాగబాబు ప్రత్యేక సిబ్బందిని నియమించి సాంకేతిక పరిజ్ఞానంతో ఆమె సికింద్రాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను గండేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

వృద్ధాశ్రమానికి పెన్షనర్స్ చేయూత

తుని రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తుని పెంటకోట రోడ్డులో శ్రీసాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమానికి పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు చేయూతనందించారు. టీడీ వీవీ ప్రసాద్ కోటిలింగేశ్వరరావు, సీతారామరాజు, కేవీ కృష్ణారావు రూ.15వేలతో 4 సిమ్మెంటు బెంచీలు అందించారు. కాదా సీత ఆధ్వర్యంలో ఆశ్రమ భవనానికి పెయింటింగ్ వేసే నిమిత్తం రూ.12వేలు పెయింట్స్ డబ్బాలు అందించారు. అలాగే విశ్రాంత ఉపాధ్యాయుడు కొడుకుల నాగభూషణంమాస్టారు రూ.25వేలతో ఆవుపాలు తీసే మిషన్‌ను సమకూర్చారు. నేమాని ఆదిత్య ఆశ్రమంలో గడ్డికోసే యంత్రాన్ని సమకూర్చారు. పెన్షనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వీ.ఆంజనేయ ప్రసాద్, అధ్యక్షులు ఎం.త్రిమూర్తులు, అమ్మలరాజు, కృష్ణా డానియేల్ జోసెఫ్, పద్మనాభం, రాంబాబు, ప్రకాష్ పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి వస్తువులు బహూకరిస్తున్న పెన్షనర్స్

కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా

సామర్లకోట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కేవలం ముగ్గురు కౌన్సిలర్లు మా త్రమే హాజరుకావడంతో కోరం సభ్యులు లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్స న్ జి.అరుణ సమావేశంలో ప్రకటించారు. శనివారం సామర్లకోట కౌన్సిల్ సమావేశం జరుగు తుందని ముందుగా అజెండా పత్రాలను అందజేసినప్పటికీ ఇప్పటికే రెండు దఫాలు చైర్‌పర్సన్ అరుణపై అవిశ్వాసం నోటీసులు ఇచ్చిన వైసీపీ కౌన్సిలర్లు 25మంది సమావేశానికి హాజరుకాలేదు. సమావేశం ప్రారంభా నికి సుమారు అరగంట సమయం వేచి ఉన్న ప్పటికీ టీడీపీ కౌన్సిలర్లు బలుసు శ్రీనివా సు, జయలక్ష్మి, టీడీపీలోకి చేరిన పిల్లాడి సత్యవతి లు మాత్రమే హాజరయ్యారు. దీంతో కోరం సభ్యులులేక సమావేశాన్ని వాయిదా వేస్తున్న ట్లు ప్రకటించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, తదితర అధికారులు సమా వేశంహాలు నుంచి వెను దిరిగారు.

పంతాలకు ప్రజాధనం దుర్వినియోగం

సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలనిర్వహణ విషయంలో మున్సిపల్ అధికారు లు తీవ్రనిర్లక్ష్యంతో ప్రజాధనం, విలువైన సమ యం వృథా అవుతుందని పలువురు వాపోతు న్నారు. వైసీపీకి చెందిన చైర్‌పర్సన్ అరుణపై సొంతపార్టీకి చెందిన 25 మంది కౌన్సిలర్లు తీ వ్ర వ్యతిరేకత తెలియజేస్తూ జిల్లా కలెక్టర్‌కు రెండు దఫాలు అవిశ్వాస నోటీసులు జారీ చేసిన విషయం విధితమే.సొంతపార్టీకి చెంది న మొత్తం కౌన్సిలర్లు తనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ తాను ఎంతమాత్రం తగ్గేదే లేదంటూ అధ్యక్షస్థానంలో ఆశీనుల య్యేందు కు వరుసగా చేస్తున్న ప్రయత్నాలు సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరుతో సమావేశాలను వాయిదా వేయక తప్పట్లేదు. ఇది ఒక విధం గా ఒకేపార్టీకి చెందిన చైర్‌పర్సన్ వెర్సెస్ వైసీపీ కౌన్సిలర్ల ఆదిపత్యపోరులో ప్రభుత్వ సాక్షిగా ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నా యి. సమయంమించిపోకుండా సత్వరం జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సముచితమైన నిర్ణయం తీసుకో వాల్సిన అవసరం ఉందని మాజీ కౌన్సిలరు పేర్కొన్నారు.



ఎస్.పైడిపాలలో లారీని నిలిపివేసిన దృశ్యం

ల్యాట్‌రైట్ లారీల అడ్డగింత

రౌతులపూడి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఎస్.పైడిపాల గ్రామంలో వైసీపీ నేతలు రాయి ప్రసాద్, జిగిరెడ్డి సత్తిబాబు, కొద్ది మంది కార్యకర్తలతో కలిసి శనివారం ఉదయం ల్యాట్‌రైట్ తరలిస్తున్న లారీలను అడ్డుకున్నారు. రహదారికి అడ్డంగా కుర్చీలు, బల్లలు అడ్డుపెట్టారు. గ్రామంలో దుమ్ము రేగుతోందంటూ కార్యకర్తలు ఆందోళన చేశారు. దీంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు అక్కడకు చేరుకుని వారితో మాట్లాడారు. దుమ్ము, ధూళి రేగుతోందని, హారన్‌లతో రాత్రి నిద్రపట్టడం లేదని వేరే మార్గంలో లారీలను తిప్పాలని డిమాండ్ చేశారు. వేరే మార్గంలో వాటిని పంపిస్తామని ఎస్ఐ హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

గుండెపోటుతో వ్యవసాయ విస్తరణ అధికారి మృతి

ప్రత్తిపాడు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.శివ శనివారం పెద్దిపాలెంలో గుండెపోటుతో మృతి చెందారు. ప్రస్తుతం విస్తరణాధికారిగా, వ్యవసాయ మట్టి నమూనా పరిశీలకుడిగా రాజమహేంద్రవరం ప్రాంతంలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రాజమండ్రిలో ఉంటున్న ఈయన శుక్రవారం స్వగ్రామం పెద్దిపాలెంలో జరిగిన శుభ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. ఇంటి వద్ద భోజనం చేసి నిద్రపోయిన ఆయనకు శనివారం వేకువజామున గుండె పోటు రావడంతో కుటుంబ సభ్యులు ఏలేశ్వరం ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. ఈయనకు భార్య సుహాసిని, పదేళ్ల కీర్తి సహస్ర, ఆరేళ్ళ పవన్‌తేజ ఉన్నారు. ఈయన అంత్యక్రియలను బంధువులు, గ్రామస్తులు నిర్వహించారు. ఈయన మృతదేహాన్ని రాజమహేంద్రవరం ఏపీ ఎన్జీవో జిల్లా కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు, రాజమహేంద్రవరం వ్యవసాయ శాఖ ఏడీఏ కె.సూర్య రమేష్, జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి సతీష్, కోశాధికారి నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు.



పేరవరంలో కరపత్రాలు అందజేస్తున్న టీడీపీ శ్రేణులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ఏలేశ్వరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పేరవరం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి రైతులకు కరపత్రాలు అందజేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్మును జమ చేస్తూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




వెంకటనగరం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

ప్రత్తిపాడు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రత్తిపాడు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ గోపీనాథ్ చెప్పారు. వెంకటనగరం గ్రామంలో శనివారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొల్లా వీర్రాజు, చలంకూరి రామకృష్ణ, జి.పుల్లయ్య, బుగతా శివ, ప్యానల్ అడ్వకేట్స్ అవసరాల దేవి, బొంగుళూరి మధుబాబు, న్యాయవాదులు వెంకటనగరం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల వన సమారాధన: వెంకటనగరం సమీపంలోని తోటపల్లిలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ గోపీనాథ్‌కు న్యాయవాదులు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



సిరిపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ తదితరులు

ఏలేశ్వరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పేర్కొన్నారు. శనివారం సిరిపురం, పేరవరం గ్రామాల్లో రూ.16 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ, కూటమి నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోటనందూరు మదర్ విద్యా సంస్థలో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కోటనందూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఎస్ఐ టి.రామకృష్ణ అన్నారు. శనివారం కోటనందూరు మదర్ విద్యా సంస్థలో నిర్వహించిన చిల్డ్రన్‌డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఆట పాటలతో మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పెనుముచ్చు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ కేవీఆర్‌కే రాజు, గురువులు, శ్రీను, హెచ్‌ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన ప్రథమ చికిత్స శిక్షణ

ఏలేశ్వరం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కాకినాడ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నేతృత్వంలో విద్యార్థులకు ప్రథమ చికిత్సపై వారం రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడినప్పుడు, పాము కాటు, ఊపిరి ఆడనప్పుడు కృత్రిమ శ్వాస అందించడం, నీటిలో మునిగినప్పుడు తదితర సమయాల్లో ప్రథమ చికిత్స ఏవిధంగా అందించాలనే అంశాలపై వైద్యులు పరాసర అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లను శిక్షణ పొందిన విద్యార్థులకు అందజేశారు. ప్రిన్సిపాల్ సునీత, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి ప్రగడ ప్రయాగమూర్తి, సురేష్, మదీనా, శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, ధర్మరాజు, దివ్య, రామలక్ష్మి, సత్యనారాయణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): శరభవరంలోనున్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో అష్టమ షష్టి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సర్వదేవతా భజన మండలి సమాజం నేతృత్వంలో భజనలు, భక్తి గేయాలు నిర్వహించారు. వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో పలువురు భక్తులు పూజలు జరిపారు. ఆయన వెంట గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, రామిశెట్టి దొరబాబు, రామిశెట్టి బులి రామకృష్ణ, అమరాది కాశీ, అమరాది రాంబాబు, బర్రే రామకృష్ణ, సుగసాని సూర్యప్రకాష్, గుబేరా, రామదేవ్ తమ్మారావు, ఎలుబండి బాబురావు, గట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా వీరాస్వామి

ప్రత్తిపాడు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా అనుబంధ సంస్థ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పెద్దశంకర్లపూడికి చెందిన కంద వీరాస్వామి నియమితులయ్యారు. శనివారం పార్టీ అధిష్టానం పంపిన ఆదేశాలు వీరాస్వామికి అందాయి. ఇప్పటి వరకు పార్టీ మండల అధ్యక్షుడిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా బీజేపీలో పలు పదవులు నిర్వహించారు. పార్టీ నాయకులు సింగిల్ సత్తిరాజు, కర్రి ధర్మరాజు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, పలువురు కూటమి నాయకులు అభినందించారు